ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -199 | పేజీలు - 8 వెల - 03/- | మంగళవారం 28 అక్టోబర్ 2025

# మొదలైన మొంథా

## ఏపీ తీరం వైపు 'మొంథా' తుపాను

## తీవ్రరూపం దాల్చే అవకాశం

**పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు**

**ప్రస్తుతం కాకినాడకు 570 కి.మీ దూరంలో కేంద్రీకృతం**

**తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో గాలులు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న విపత్తుల నిర్వహణ సంస్థ**



**అమరావతి, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలపై ప్రారంభమైంది. తుపాను కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి సమీపించే కొద్దీ దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన తాజా వివరాల ప్రకారం, 'మొంథా' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 520 కిలోమీటర్లు, కాకినాడకు 570 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుపాను మరింత బలపడి రేపు (మంగళవారం) ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

మిగతా 2లో...



## ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉందాం

**మొంథా తుపానుపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు సమీక్ష**

**రియల్ టైంలో ప్రజలకు సమాచారం అందాలి**

**తుపాను బాధితులకు రూ.3 వేలు, 25 కిలోల బియ్యం: చంద్రబాబు ఆదేశాలు**

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ


**త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ**

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**




**న్యూఢిల్లీ,అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం,మిగతా 2లో...





## 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్...

## అన్ని రాష్ట్రాలకు నోటీసులు

2లో.

**'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ**

**అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ**

**మోసాలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ వివరాలు సమర్పించాలని ఆదేశం**

**ఇది దేశవ్యాప్త కుంభకోణం.. దర్యాప్తు సీబీఐకి అప్పగించేందుకు మొగ్గు**

**ఈ మోసాల వెనుక మయన్మార్, థాయ్‌లాండ్ ముఠాలు ఉన్నాయని వెల్లడి**

## అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

**కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్**

**జిల్లా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష**



**అమరావతి,అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. మిగతా 2లో...

# ఐకానిక్ రైల్వే స్టేషన్లు

## రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు





**నూతన పోర్టులకు తప్పనిసరిగా రైల్వే కనెక్టివిటీ ఉండాలని ఆదేశం**

**అమరావతి, గన్నవరంలో కొత్త రైల్వే కోచింగ్ టెర్మినళ్లకు ఆమోదం**

**రాష్ట్రంలోని రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష**

**అమరావతి, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

మిగతా 2లో...

## తదుపరిసిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

**కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్**



**న్యూఢిల్లీ,అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియనుమిగతా 2లో...

# రైతుకు నష్టం కలగొద్దు

**కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి**

**: సీఎం రేవంత్ రెడ్డి**

**మొంథా తుపాన్ నేపథ్యంలో చర్యలు**

**ధాన్యం చెడిపోకుండా టార్పాలిన్‌ల వినియోగం**




**హైదరాబాద్, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో వర్ష సూచనల నేపథ్యంలో ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా కొనుగోళ్లు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారుమిగతా 2లో...

## జిల్లాల పునర్విభజనపై నేడు సీఎంతో క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

**దాదాపు 200 వినతులు, ప్రతిపాదనలపై కీలక చర్చ**

**10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూడా సిఫార్సులు**



**అమరావతి, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పుపై ప్రభుత్వ కసరత్తు తుది దశకు చేరుకుంది. జిల్లాల పునర్విభజనకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం నేడు మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వినతులు, ప్రతిపాదనలపై ముఖ్యమంత్రితో చర్చించి, ఆయన సూచనల మేరకు తుది నివేదికను రూపొందించనుంది. మిగతా 2లో...

## ఏం.. మీరు న్యూస్ పేపర్లు చదవడంలేదా?...

**వీధి కుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం**

**ఆదేశాలు పాటించని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు సమన్లు**

**పశ్చిమ బెంగాల్, తెలంగాణ ప్రభుత్వాలకు మినహాయింపు**

**నవంబర్ 3న కోర్టుకు హాజరు కావాలని ఆదేశం**

**దేశ ప్రతిష్ట దెబ్బతింటోందని ధర్మాసనం కీలక వ్యాఖ్య**

**హాజరు కాకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



2లో.

## తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

**(మొదటి పేజి తరువాయి)**

కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

**(మొదటి పేజి తరువాయి)**

అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

## ఐకానిక్ రైల్వే స్టేషన్లు

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, తిరుపతిని కలుపుతూ చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఖరగ్‌పూర్ నుంచి చెన్నై వరకు నిర్మించ తలపెట్టిన డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్ పనులపైనా ఆయన దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే మార్గాలపై దృష్టి సారించామని, ఇకపై తూర్పు-పశ్చిమ రాష్ట్రాలను అనుసంధానించే ప్రాజెక్టులకూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

రాజధాని ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అమరావతి, గన్నవరంలో నూతన రైల్వే కోచింగ్ టెర్మినళ్ల నిర్మాణానికి రైల్వే శాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ కోచింగ్ టెర్మినళ్లను విస్తరిస్తున్నట్లు అధికారులు వివరించారు. మరోవైపు, రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు. తిరుపతిలో ప్రయాణికుల సౌకర్యార్థం స్కైవాక్ నిర్మించాలని, విశాఖలో జ్ఞానాపురం వైపు స్టేషన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 73 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద ఆధునీకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పుష్కరాల కోసం వివిధ ప్రాంతాల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని వారు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతుకు నష్టం కలగొద్దు

**(మొదటి పేజి తరువాయి)**

సీఎం ఆదేశాలతో సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను ప్రభావం తెలంగాణపై ఉండే అవకాశముండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. వానాకాలం ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బతినకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లను వినియోగించి చెడిపోకుండా చూడాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన రవాణా వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాబోయే 30 నుంచి 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో వరి కోతలు నిలిపేస్తే రైతులకు ఇబ్బంది ఉండదని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇప్పటికే 4,428 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్టు తెలిపారు. మిగిలిన 3,814 కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలన్నారు.సోమవారం నాటికి 22,433 మంది రైతుల నుంచి 1,80,452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. అందులో దొడ్డు రకం 73,628 మెట్రిక్ టన్నులు, సన్నాలు 1,06,824 మెట్రిక్ టన్నులున్నాయనీ, వాటి విలువ రూ.431.09 కోట్లు అని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలనీ, కొనుగోలులో రైతులకు ఎక్కడా ఆటంకాలు కలుగకుండా చూడాలని అన్నారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.

## జిల్లాల పునర్విభజనపై నేడు సీఎంతో క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

**(మొదటి పేజి తరువాయి)**

ఈ నివేదికను నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదించే అవకాశాలు ఉన్నాయి.
పరిపాలనా సౌలభ్యం, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లాల సరిహద్దులు, పేర్ల మార్పు కోసం ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీకి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నుంచి దాదాపు 200 వరకు అర్జీలు అందాయి. వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన ఉపసంఘం, జిల్లా అధికారుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. జనగణన ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబర్ 31వ తేదీలోగా ఈ మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.వైసీపీ హయాంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. జిల్లాల విభజన, పెంపు జరిగిన నాటి నుంచి అనేక వివాదాలు, అసంతృప్తులు ప్రజలు, రాజకీయ పక్షాల నుంచి నాడు వెల్లువెత్తాయి. ప్రజల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించకుండానే గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గందరగోళానికి దారి తీసింది. అయితే ఈ గందరగోళానికి తెరదించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు, ప్రజలు, రాజకీయ నేతల విజ్ఞప్తుల నేపథ్యంలో 26 జిల్లాలను 32 జిల్లాలు చేసేందుకు ప్రభుత్వం యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రధానంగా ఆరు కొత్త జిల్లాల ఏర్పాటుపై ఉపసంఘం ముఖ్యమంత్రికి నివేదించనున్నట్లు తెలుస్తోంది.

# ఏం.. మీరు న్యూస్ పేపర్లు చదవడంలేదా?...

## వీధి కుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
వీధి కుక్కల నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము జారీ చేసిన ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు (ప్రధాన కార్యదర్శులు) సమన్లు జారీ చేసింది. వారంతా నవంబర్ 3న తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని సోమవారం ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) రూల్స్, 2023 అమలుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ ఏడాది ఆగస్టులోనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, చాలా రాష్ట్రాలు పట్టించుకోకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "అధికారులు వార్తాపత్రికలు చదవడం లేదా? సోషల్ మీడియా చూడటం లేదా? ఆదేశాలు అందకపోయినా, అఫిడవిట్లు ఇక్కడ ఉండాల్సింది. నవంబర్ 3న చీఫ్ సెక్రటరీలందరూ తప్పనిసరిగా కోర్టులో హాజరు కావాలి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని బెంచ్ వ్యాఖ్యానించింది.

పశ్చిమ బెంగాల్, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయని కోర్టు గుర్తించింది. "దేశంలో వీధి కుక్కలకు సంబంధించిన ఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల విదేశాల దృష్టిలో మన దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోంది. మేం కూడా వార్తా కథనాలను చదువుతున్నాం" అని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో, ఈ కేసులో తమను కూడా భాగస్వాములను చేయాలని కోరుతూ వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు (%=ఔూ%), వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్లపై కూడా కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. "దేశంలోని %=ఔూ%లన్నీ ఈ కేసులో పార్టీలుగా చేరతామంటే, మన ముందు కోట్లాది మంది ఉంటారు కదా? సహేతుకమైన సూచనలు చేయండి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

తదుపరి విచారణ తేదీన చీఫ్ సెక్రటరీలు హాజరు కాకపోతే, కఠిన చర్యలతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఢిల్లీ విషయంలో ఎంసీడీ ఇచ్చిన నివేదిక సరిపోదని, అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయలేదో ఢిల్లీ చీఫ్ సెక్రటరీ వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కాగా, ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల ప్రకారం, కుక్కల స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలతో పాటు, వాటి కోసం ఏర్పాటు చేసిన షెల్టర్ల వివరాలతో అన్ని రాష్ట్రాలు నివేదికలు సమర్పించాల్సి ఉంది. ఈ కేసు తదుపరి విచారణ నవంబర్ 3న జరగనుంది.

# 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్...

## అన్ని రాష్ట్రాలకు నోటీసులు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. "దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది.

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి మాట్లాడుతూ, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు భారత్ బయట నుంచి, ముఖ్యంగా మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్నాయని వివరించారు.

విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ... అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు వారం రోజుల సమయం కోరగా, ధర్మాసనం అనుమతించింది.

ఈ క్రమంలో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన 'డిజిటల్ అరెస్ట్' సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని, కేవలం కేసుల వివరాలను రికార్డుల రూపంలో అందించాలని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.

# మొదలైన మొంథా

**(మొదటి పేజి తరువాయి)**

మొంథా తుఫాన్‌పై ఆందోళన వద్దని, అప్రమత్తంగా ఉందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం రాత్రి 10గంటలకు రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో తుఫాన్ ప్రభావంపై వాతావరణ శాఖ అధికారులతో ఆయన సమీక్ష చేశారు. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంపై మంగళవారం నుంచి అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలపగా.. దీనిపై రియల్‌టైమ్‌లో ప్రజలకు సమాచారం అందించాలని సీఎం ఆదేశించారు. "ప్రభుత్వ సన్నాహాలు, సేవలపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని, ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు తుఫాన్ సన్నద్ధతపై ఐవీఆర్ఎస్ విధానంలో సేకరించిన సమాచారంపైనా సీఎం సమీక్ష చేశారు. అంతకుముందు... ఇదే అంశంపై ఆయన అధికారులను అప్రమత్తం చేశారు. మంగళవారం ఉదయం నుంచి ప్రతి గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేయాలని ఆదేశించారు. తుఫాన్ రక్షణ చర్యల విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుందని, ఆ సమయంలో ప్రజలెవ్వరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలని చంద్రబాబు కోరారు. ఎప్పటికప్పుడు సంక్షిప్త సందేశాలు పంపి, అవగాహన పెంచాలని, తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుఫాన్ల అనుభవాన్ని వినియోగించాలని సీఎం సూచించారు. 'రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో బ్లాక్స్ లేకుండా పటిష్ఠం చేయాలి. చెరువులు, కాలువ గట్లు తెగిపోకుండా చూసుకోవాలి. సమాచార వ్యవస్థకు అంతరాయం కలగకుండా, శాటిలైట్ ఫోన్లు వినియోగించాలి. ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జనరేటర్లను బ్యాకప్ కోసం వినియోగించాలి. తుఫాన్ వల్ల ఎవ్వరూ ప్రమాదాల బారిన పడకూడదు.

ఒక్క మరణం కూడా సంభవించకూడదు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి" అని అధికారులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. ఎక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి, జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలతో పాటు అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. సమీక్షలో మంత్రి లోకేష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తుఫాన్ బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం -సీఎం ఆదేశాలు

'మొంథా తుఫాన్ కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలి' అని సీఎం చంద్రబాబు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌పై కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి ప్రాంతాల్లో కొండచరియలు జారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పునరావాస కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జి అధికారుల ను నియమించాలి. పునరావాస కేంద్రాల నుంచి తిరిగి వెళ్లేటప్పుడు ఒక్కో కుటుంబానికి 25కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. వలంటరీగా వచ్చే వారిని సహాయ కార్యక్రమాలకు వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశించారు.

### చంద్రబాబుకు ప్రధాని మోదీ ఫోన్

**మంత్రి లోకేశ్‌కు పీఎంవోతో సమన్వయ బాధ్యతలు**

మొంథా ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రధాని నరేంద్రమోదీ తనకు ఫోన్ చేసి, అడిగి తెలుసుకున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా పీఎంవోతో సమన్వయం బాధ్యతను మంత్రి లోకేశ్‌కు సీఎం అప్పగించారు.

### సన్నద్ధతపై 83శాతం సంతృప్తి : అధికారులు

అధికారులు ఎన్ని రివ్యూలు చేశారనేది కాదని, క్షేత్రస్థాయిలో ఎంత మేర ప్రభావం చూపిందనేది ముఖ్యమని, దీనికి ప్రజాభిప్రాయాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధత ఎలా ఉందనే అంశంపై సేకరించిన ప్రజాభిప్రాయంలో 83% సంతృప్తి వ్యక్తమైందని అధికారులు వివరించారు. తుఫాన్‌కు సంబంధించి జాగ్రత్తలపై మీమీ ప్రాంతాల్లో సమావేశాలు జరిగాయా అన్న ప్రశ్నకు 70శాతం మంది అవును.. అని సమాధానమిచ్చారని తెలిపారు. ముందు జాగ్రత్తలపై 74శాతం మంది సంతృప్తిగా ఉన్నారని అధికారులు వివరించారు. ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టం ఏర్పాటు చేసినట్లు ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో తొలిసారిగా ఈ సిస్టంను ఏర్పాటు చేశామని, రాష్ట్ర స్థాయిలో ఉన్న సమాచారం ఆధారంగా ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి నేరుగా ఆయా ప్రాంతాలకు మైక్‌ల ద్వారా అప్రమత్తం చేసే అవకాశం ఉందని తెలిపారు.

## అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి



ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కల్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 అర్జీలు -కమిషనర్ పి.విశ్వనాథ్

## పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయండి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
ప్రజల సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, ప్రతి ఫిర్యాదుదారుడికి పరిష్కార స్థితిని నిరంతరం తెలియజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు.
స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వివిధ విభాగాలకు సంబంధించిన 34 అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ఇంచార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





**వచ్చిన ముఖ్య అర్జీలు**
ఎఫ్‌సిఐ కాలనీ%-%1లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానిక శివరంగ ప్రసాద్ విన్నవించారు. జొహరపురం స్మశాన వాటికకు వెళ్లే రహదారిపై సీసీ రహదారి మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ తిమోజి అభ్యర్థించారు. కల్లూరు స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించి, వీధి దీపాల మరమ్మత్తులు చేయాలని సిపిఐ ప్రతినిధులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి విన్నవించారు. పవన్‌సాయి నగర్%-%2 (పెద్దపాడు రోడ్) లో సీసీ రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని నవీన్ కుమార్ కోరారు. రాధా %ం% రేణుక నగర్లో సీసీ రహదారి నిర్మించాలని స్రావన్ కుమార్, శంకర్ తదితరులు విన్నవించారు.

# టిడ్కో లబ్ధిదారులు పూర్తి డీడీ చెల్లించాలి ..

## కమిషనర్ విశ్వనాథ్ -వారంలోపు చెల్లింపు పూర్తి చేస్తే ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించిన 206 మంది లబ్ధిదారులు తమ మిగిలిన డిమాండ్ డ్రాఫ్టులను (డీడీలు) వారంలోపు చెల్లించాలని, అలా చేస్తే ఇళ్లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. సోమవారం నగరంలోని ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో గల నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్, టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పురోగతిని విశ్లేషించారు. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులు డీడీలు చెల్లించి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్నారన్న వివరాలు సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి సొంత గృహం అందించాలనే సంకల్పంతో పనిచేస్తోంది. గృహాలు సిద్ధంగా ఉన్నప్పటికీ కొందరు లబ్ధిదారులు తమ డీడీలను పూర్తి స్థాయిలో చెల్లించకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అవుతోంది. వారందరూ త్వరగా చెల్లించి, ఇళ్లను తమ పేర్లపై నమోదు చేసుకోవాలి" అని అన్నారు. అలాగే ప్రతి అడ్మిన్, వారానికి కనీసం రెండు సార్లు లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. గృహాల రిజిస్ట్రేషన్ పనుల్లో ఎటువంటి ఆలస్యం జరగకూడదని, అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పరచి లబ్ధిదారులకు సాయం చేయాలని సూచించారు.





విశ్వనాథ్ మాట్లాడుతూ, "సర్కారు అందిస్తున్న ఈ ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశం లబ్ధిదారులకు పెద్ద ఊరట. సైబ్బంది ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తక్షణమే డీడీ చెల్లింపులు పూర్తి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి న్యాయం చేస్తాం

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సందర్భంగా మొత్తం 135 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎస్పీ స్వయంగా విన్నారు. వివిధ ఫిర్యాదుల్లో ఉద్యోగ వాగ్దానాల పేరుతో మోసాలు, భూమి వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆకతాయిల వేధింపులు వంటి అంశాలు ఉన్నాయి. ఉద్యోగం ఇప్పిస్తామని రూ.4 లక్షలు తీసుకొని మోసం చేసిన ఘటనపై విచారణకు ఆదేశాలు. నందవరం మండలంలో రూ.3.10 లక్షల మోసం చేసిన ఫిర్యాదు. రూ.30 లక్షల మార్ట్‌గేజ్ డీడ్ మోసం, పొలం దౌర్జన్యాలు, మద్యం సేవించి బెదిరింపులు, వృద్ధ మహిళపై కుటుంబ వేధింపుల కేసులు కూడా నమోదు అయ్యాయి. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

## రక్తదానం చేసిన పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్







**నంద్యాల క్రైం, అక్టోబర్ 27. (రిపబ్లిక్ న్యూస్):**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో సోమవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన " మెగా రక్తదాన శిబిరం " ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది మొత్తం –27 మంది, యువత, ఇతర ప్రజలు –79 మంది మొత్తంగా 106 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, ప్రజలకు, ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ సిబ్బంది అందరికీ డీఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్







**నంద్యాల క్రైం, అక్టోబర్ 27. (రిపబ్లిక్ న్యూస్):**
పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పోలీసు ఆయుధాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారికి పోలీసు జాగిలం హానీ మరియు హ్యాండ్లర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనాలను గురించి ఎస్పీ గారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్రత నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

**ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు**
ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసులు వాడే 410 డి.పి మస్కట్, 7.62 ఎంఎం బోల్ట్ యాక్షన్ రైఫెల్, 7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్, 7.62 ఎంఎం ఏకే 47 రైఫిల్ 9 ఎంఎం కార్బన్, 9 ఎంఎం పిస్టల్ వి.ఎల్ పిస్టల్ 16 ఎంఎం పివిటి, ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రెనేడ్స్, టియర్ స్మోక్ షెల్, 303 రఫిల్, 380 రివాల్వర్, ఫైబర్ లాఠీ, హెల్మెట్ స్టోన్ గార్డ్, బాడీ ప్రొటెక్టోర్, పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి పోలీసులు విద్యార్థులకు, వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రూపొందించిన శక్తి యాప్ వాటి ప్రయోజనాల గురించి మరియు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు ముఖ్యంగా మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మహిళా ఇన్స్పెక్టర్లు గౌతమి, జయరాం, వారి సిబ్బంది వివరించడం జరిగింది. సైబర్ క్రైమ్ నేరాగాళ్ల చేతిలో పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో విద్యార్థులకు తెలియజేస్తూ మీరు విన్న వాటిని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**అబ్బురపరిచిన పోలీస్ జాగిలం హానీ విన్యాసాలు**
విన్యాసాలలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీకి పోలీసు జాగిలం హానీ, హ్యాండ్లర్ గౌరవ వందనం చేశారు. అనంతరం జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. అంతేకాక పోలీసు జాగిలాలు పేలుడు పదార్థాలు, హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆర్ఐలు బాబు, మంజునాథ్, సురేశ్ బాబు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ మరియు జాయింట్ కలెక్టర్





**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవి. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా, అలాగే తెలంగాణ ప్రాంతంలో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా రోడ్ల వెంట, పట్టణాల్లో నిరాధారంగా తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి వారికి సరైన వైద్యసహాయం, పౌష్టికాహారం, యోగా శిక్షణ, పునరావాస సేవలు అందించడం మనోబంధు ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విధంగా వారు కోలుకున్న తర్వాత, వారిని వారి కుటుంబ సభ్యుల వద్దకు లేదా గుర్తింపు పొందిన వసతిగృహాలలో చేర్చడం ఫౌండేషన్ ధ్యేయమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి నాగేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష, మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ రీజనల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించాలి

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పరిశీలన**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా, ప్రజల్లో పోలీసుల సేవా తత్వం, విధి నిర్వహణ తీరుపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో "ఓపెన్ హౌస్" కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యక్షంగా పరిశీలించారు.
విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రదర్శన
ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ "పోలీసు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కల్గి ఉండటం సమాజ నిర్మాణానికి మేలు చేస్తుంది. పోలీసులు ఎలాంటి పరిస్థితుల్లో, ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటారో తెలుసుకోవడం యువతలో సమాజ సేవ పట్ల ఆసక్తిని పెంచుతుంది," అని పేర్కొన్నారు.







ఆయన మాట్లాడుతూ, పోలీసు విభాగం కేవలం చట్టాన్ని అమలు చేసే వ్యవస్థ కాకుండా ప్రజల భద్రతకు కాపాడే సైన్యం అని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా ప్రజలలో పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు.
ఆయుధాల వివరణ, ప్రదర్శన
ఆర్మ్ రిజర్వ్ (ఎఆర్) విభాగం సిబ్బంది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల ఆయుధాలు, వాటి వినియోగ విధానం, సాంకేతిక వివరాలను వివరించారు. రైఫిల్, కార్బైన్, ఎల్ఎమ్‌జీ, రబ్బర్ బుల్లెట్ గన్, టియర్ గ్యాస్ లాంచర్ వంటి ఆధునిక ఆయుధాలను చూపించి, వాటి ఉపయోగించే సందర్భాలను వివరించారు.
ప్రతి ఆయుధం భద్రతా ప్రమాణాలతో ఎలా నిర్వహించాలో కూడా విద్యార్థులకు తెలియజేశారు.
విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు, సిబ్బందిని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. చిన్నారుల్లో పోలీసుల పట్ల ఆసక్తి, గౌరవభావం స్పష్టంగా కనిపించింది.
సమాజ సేవ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపు ఈ తరహా ప్రదర్శనలు భవిష్యత్తు పౌరుల్లో సమాజ సేవ పట్ల స్ఫూర్తిని కలిగిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.
"పోలీసుల దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, ప్రమాదాలు చూసి విద్యార్థులు సమాజం కోసం త్యాగం చేసే మనోభావాన్ని నేర్చుకుంటారు," అని చెప్పారు.
పోలీసు శాఖలోని ప్రతి విభాగం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, ఎఆర్ తీరుపై కూడా విద్యార్థులకు సంక్షిప్త పరిచయం ఇచ్చారు.

**విశేషంగా పాల్గొన్న విద్యాసంస్థలు**
ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి స్కూల్, శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు పోలీసు సిబ్బందితో ఫోటోలు దిగుతూ, ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు.
కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ శ్రీ కృష్ణమోహన్, ఆర్ఐలు పోతలరాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.
జిల్లా పోలీసు సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.
ఎస్పీ సందేశం %-% పోలీసు వ్యవస్థను సన్నిహితంగా తెలుసుకోండి"చివరగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విద్యార్థులకు సందేశమిస్తూ
"పోలీసు వ్యవస్థను సన్నిహితంగా తెలుసుకుంటే, దాని వెనుక ఉన్న త్యాగం, క్రమశిక్షణ, సేవా తత్వం అర్థమవుతుంది. మీరు భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నా, చట్టాన్ని గౌరవించండి, సమాజానికి సేవ చేయండి" అని పిలుపునిచ్చారు.

# అడ్డదారుల్లో "వాహన" దారులు
# ప్రయా(స)ణం




**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 26, ( రిపబ్లిక్ న్యూస్ )**
నగరంలో వాహన చోదకులు యూటర్న్ రాంగ్ రూట్ ప్రయాణం చేస్తున్నారు. రద్దీగా ఉన్న కూడళ్లలో రాంగ్ ప్రయాణం వల్ల ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగించే విధంగా నడిపి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రయాణంలో ఒక్కో చోదకుడు ఒక రకంగా వాహనాన్ని నడుపుతుంటారు. కుటుంబంతో సహా ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వాటికి ఎవరు బాధ్యత. అందులో భాగంగా యుక్త వయసు ఉన్న పిల్లలు తమ వాహనాలను జోరుగానడుపుతున్నారు. వీటివల్ల మిగతా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాక యువకులు యూటర్న్ తీసుకునే సమయంలో జోరుగా తమ వాహనాలను నడుపుతూ .. మిగతా ప్రయాణ వాహనదారులను యాక్సిడెంట్ చేసిన సందర్భాల్లో ఎన్నో ఉన్నాయి.

వీటిని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు యూ టర్న్ తీసుకునే వాహన చోదకులుకు నియమ నిబంధనలు తెలియజేస్తూ కట్టడి చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. అయితే చోదకులు వాహనాలను రాంగ్ రూట్ లో నడుపుతూ వారు ఇబ్బంది పడడమే కాక ఇతర వాహన చోదకులకు ఇబ్బందులకు గురిచేస్తూ దారికి అడ్డంగా వాహనాలను నడుపుతున్నారు. ప్రయాణంలో భాగంగా అత్యవసర వేళలో కుటుంబం వారి పిల్లలతో కలిసి వెళుతున్న సందర్భంలో ద్విచక్ర వాహనాలు నడిపే యువకులు యాక్సిడెంట్ లు చేసి జోరుగా తమ వాహనాలను వేసుకొని వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. నియమ నిబంధనలు పాటించాల్సిన వాహన చోదకులు ఇష్టానుసారంగా నగరంలో వాహనాలను నడుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ డిఎస్పి, పోలీసులు, సిబ్బంది వాహన చోదకులకు చలానాలు వేసి పంపుతున్నారు. అందులో భాగంగానే ప్రధాన కూడళ్ళు అయిన సప్తగిరి, శ్రీకంఠం, సూర్య నగర్ 80 ఫీట్ రోడ్, పాతూరు గాంధీ సర్కిల్, ఆర్ట్స్ కాలేజ్ ఎన్టీఆర్ , క్లాక్ టవర్ , కోర్ట్ రోడ్డు ఐరన్ బ్రిడ్జి , ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి , తెలుగు తల్లి , రుద్రంపేట బ్రిడ్జి, కళ్యాణదుర్గం రోడ్డు ఐరన్ బ్రిడ్జి , బళ్లారి బైపాస్ ఐరన్ బ్రిడ్జి , తపవనం ప్రధాన సర్కిల్లోనే కాక

కళ్యాణదుర్గం రోడ్ జూడియో కూడలి, అనంతపురం క్లబ్ కూడలి తదితర రహదారుల మధ్యలో

వాహన చోదకులు యూటర్న్ తో రాంగ్ రూట్ లో వాహన ప్రయాణం చేస్తున్నారు. కూడళ్లలో సరైన పద్ధతిలో వాహన చోదకులు ప్రయాణం చేయక ఎవరి ఇష్టం వారిది, ఎవరి దారి వారిది అన్నట్టు వివరిస్తున్నారు. కూడళ్లలో వాహనదారులను నియంత్రించడమే కాక చలానా రూపంలో పోలీసులు కాలయాపన చేస్తున్నారు. వీటితోపాటు ఆటోలు, కారులు వివిధ వాహనాలు రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తున్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తూ జోరుగా వాహనాలను నడుపుతూ యువకులు హైదరాబాద్, బెంగుళూరు లాంటి మహానగరాలలో కట్స్ డ్రైవింగ్ చేసినట్లు అనంతపురం నగరంలో యువకులు ఇష్టాసారం తమ వాహనాలను నడుపుతున్నారు. ఎఫ్ జెడ్, రాయల్ ఎన్ఫీల్డ్ లాంటి ద్విచక్ర వాహనాలలో శబ్దాలతో కూడిన డ్రైవింగ్ చేస్తూ తోటి ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేయడమే కాక హృదయ సమస్యలు ఉన్న ప్రయాణికులు ఎవరైనా ఉంటే ఈ శబ్దాలతో వారు మరణించక తప్పదు. ట్రాఫిక్ డిఎస్పి వీటిపై దృష్టి పెట్టి రాంగ్ డ్రైవ్, కట్స్ డ్రైవ్, శబ్దాలతో కూడిన డ్రైవ్ చేస్తున్న వాహనాలను సీజ్ చేసి తోటి ప్రయాణికులను కాపాడాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు. యువకులు యమ స్పీడుతో వాహనాలను నడపడమే కాకుండా , హృదయ ఆరోగ్య సమస్యలు ఉన్న తోటి ప్రయాణికుల ప్రయాణానికి ఆటంకం కలిగిస్తున్నారు. అయితే వీటిని ట్రాఫిక్ పోలీసులు ఉన్నతాధికారులు వీటిపై దృష్టి పెట్టి సుగమ వాహనాల ప్రయాణానికి నాంది పలకాలని నగరు ప్రజలు కోరుకుంటున్నారు.

### ట్రాఫిక్ పోలీసులు వీటిపై దృష్టి పెట్టరు ఎందుకు

నగరంలో ప్రధాన కూడళ్లలో యువకులు తమ వాహనాలను జెట్ స్పీడుతో నడుపుతున్నారు. వీటివల్ల వాహనచోదకుల ప్రయాణంలో తమ పిల్లలు, వృద్ధులు, హృదయ సమస్యలు ఉన్న వారు, సైకియాట్రిస్ట్ సమస్యలు ఉన్నవారు భయాందోళనకు గురవుతున్నారు. యువకులు వాహనాల శబ్దాలతో ఇష్టాచారం నడుపుతున్నారు తోటి వాహన చోదకులకు ఏమైనా ప్రమాదం సంభవిస్తే ఎవరిది బాధ్యత. శబ్దాలతో చేసిన వాహన చోదకులదా... నిర్లక్ష్యం వహించిన ట్రాఫిక్ పోలీసులదా... లేక ట్రాఫిక్ డిఎస్పి దా...

### ట్రాఫిక్ డిఎస్పి కళ్ళు మూసుకొని ప్రయాణం

నగరంలో యమ జోరుతో యువకులు తమ వాహనాలు నడుపుతున్నారు. వీటిపై ట్రాఫిక్ డి.ఎస్.పి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నగరంలో ఇంత జరుగుతున్నా కూడా ట్రాఫిక్ డిఎస్పి నగరంలో కళ్ళు మూసుకొని ప్రయాణం చేస్తున్నాడు. నియమ నిబంధనలు వాహన చోదకులు పట్టించుకోరు. ట్రాఫిక్ పోలీసులు వీటిపై నిగా ఉంచరు. చూసి చూడనట్లు వ్యవహరిస్తూ.... విధి నిర్వహణలో ట్రాఫిక్ పోలీసులతో సహా ట్రాఫిక్ డిఎస్పి



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనచోదకులు రాంగ్ రూట్ ప్రయాణం చేసినా పట్టించుకోరు. రాంగ్ రూట్ ప్రయాణంలో ప్రమాదాలు జరిగినా కూడా గమనించరు. పోలీసులు కేవలం చలానాలతోనే సరిపెట్టుకుంటున్నారు.

### నిర్లక్ష్యం వీడరు .... విధి నిర్వహణ మరిచారు

యూటర్న్ రాంగ్ రూట్ ప్రయాణమే ఇబ్బంది కరం. అందులో ప్రయాణం రాంగ్ రూట్. మరి నియమ నిబంధనలు ఎవరు పాటిస్తారు. రాంగ్ రూట్ ప్రయాణానికి కళ్లెం వేసేదెవరు. చలానాలతో సరిపెట్టుకుంటున్న పోలీసులు విధులు సక్రమమేనా... నిండు పున్నమి జాబిలిని మింగినట్లు.... చలానాలు వేసి పంపిస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు.

### మా సారు ఫుల్ బిజీ... వాహనచోదకులు గజీబిజీ

ద్విచక్ర వాహన చోదకులు గజీబిజీగా ప్రయాణం చేసిన కూడా పట్టించుకునే నాథుడే నగరంలో కరువయ్యారు. ఇష్ట సారం వాహనదారులు వెళుతున్న కూడా చూడరు. చూసిన మౌనంగా ఉంటారు. ఎందుకో మరి.... నా రూటే సపరేటు అన్నట్లు వాహన చోదకులు అడ్డదారుల్లో వెళుతుంటే ట్రాఫిక్ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాహన చోదకులపై చలానాలతో సరిపెట్టుకున్న పోలీసులు ఇప్పటికైనా తమ నిర్లక్ష్యం వీడి, విధి నిర్వహణలో వాహన చోదకులను నియంత్రించి రాంగ్ రూట్ సమస్యలకు, యూటర్న్ న్ సమస్యలకు చెక్ పెడతారా... లేదా అన్నది.... వేచి చూడాల్సిందే



## బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం

### -టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి



**అనంతపురం బుక్కరాయసముద్రం, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో కుటుంబ యజమాని మరణించిన బాధిత పేద కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయాలని అనంతపురం జిల్లా టిడిపి నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మండలం ఎం.పీ.డీ.వో సాల్మన్ రాజు, డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేఖరులతో ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ చంద్రన్న భీమా పథకం అనివార్య కారణాల వలన అమలులో ఆలస్యమైనందున, కుటుంబ యజమానిని కోల్పోయిన పేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయము పొందలేకపోయారన్నారు. జన చైతన్య నగర్ కాలనీ యందు దండియా గౌసియా, షేక్ మాబు జాన్, ఎస్. మున్ని వితంతు మహిళలు కుటుంబ పెద్ద మరణించడంతో

కుటుంబ పోషణ, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు కలిగిన పేద వితంతువులు ఇంటి బాడుగలు చెల్లించలేక, వితంతు పెన్షన్ అందక, భీమా సహాయము పొందక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.మండల కార్యాలయంలో ఉప తహసిల్దార్ నాగరాజ్ కు బాబా ఫక్రుద్దీన్ వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో చంద్రన్న భీమా అమలులో ఉంటే అందే ఆర్థిక సహాయాన్ని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల సహాయం వరకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి స్పీడ్ పోస్టు ద్వారా పంపినట్లు బాబా ఫక్రుద్దీన్ వలి తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

### సమయపాలన పాటించని వైద్యులు రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం

### ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే బెంబేలెత్తున్న రోగులు






**గుత్తి అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిర్మల కెవిపిఎస్ అధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం వైద్యులకు లక్షల రూపాయలు వేతనాలు అందిస్తున్నది వాటిని తీసుకుంటున్న వైద్యులు ప్రభుత్వం రంగంలో వైద్యంను మెరుగుపరచాల్సిన ప్రభుత్వ వైద్యులై జీతాలు సరిపోవని కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆసుపత్రి సమయంలో విధులు నిర్వహించకుండా ప్రవేట్ ఆసుపత్రిలో పని చేస్తూ ఏమాత్రం మానవత్వం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులతో నిర్లక్ష్యం చేస్తున్నారు చుట్టుపక్కల గ్రామాలలోని గర్భవతులు పట్టణంలోని గర్భవతులు అందరూ వైద్యం కోసం గుత్తి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వైద్య సిబ్బంది సరైన సదుపాయాన్ని కల్పించకుండా అనంతపూర్ గాని కర్నూల్ కానీ రిఫర్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గుత్తి మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నిర్మల కెవిపిఎస్ మండల అధ్యక్షులు మల్లికార్జున డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ కుమార్ మహిళా మండల కార్యదర్శి రేణుక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అమడగూరులో వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

### వైసీపీ నుంచి 20 కుటుంబాలు టీడీపీలో చేరిక





**శ్రీ సత్యసాయి అమడగూరు, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్)**
మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. చినగానిపల్లి పంచాయతీ ఆకులవాండ్ల పల్లికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. చినగాని పల్లి పంచాయతీ వైసీపీలో కీలకంగా ఉన్న హనుమంత్ రెడ్డి, ఎం.హనుమంత రెడ్డి, డి.భాస్కర్, జయరాం, ఎం.రామలింగారెడ్డి, ఎం.భాస్కర్ రెడ్డి, జి.అది, ఎం రామచంద్ర, జయరాం రెడ్డి, వి శివ, రామచంద్ర, రామయ్య, రాజశేఖర్ రెడ్డి, పి సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నా తమకి ఎలాంటి గుర్తింపు లేదని, తమ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్న తీరు, స్థానికంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి పని తీరు చూసి టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమడగూరు మండల టీడీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డితో పాటు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**పలు అభివృద్ధి పనులకు భూమి పూజ**

మున్సిపాలిటీ పరిధిలోని చిత్రావతి రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి సందర్భంగా పుట్టపర్తిని సుందరంగా తీర్చి దిద్దాలని అధికారులను ఆదేశించారు. సుందరీకరణలో భాగంగా చిత్రావతి బ్రిడ్జ్ పై ప్రత్యేక ఆకర్షణగా విద్యుత్ దీపాల ఏర్పాటు పనులకు, చిత్రావతి రోడ్డు మరమ్మతు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఉదయాన్నే పుట్టపర్తి పట్టణంలోని మెయిన్ రోడ్డులో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు విద్యుత్ తీగల క్రమబద్దీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలకు 3.60 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం

### రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి -కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### న్యామద్దల - చిన్నప్పేట రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

**అనంతపురం (చెన్నే కొత్తపల్లి), అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి.. ప్రయాణీకులకు, గ్రామస్థులకు ఇబ్బందులు తొలగించాలని కాంట్రాక్టర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల నుంచి వయా చిన్నప్పేట మీదుగా హరియాన్ చెరువు వరకు జరుగుతున్న రోడ్డు పనులను ఆమె మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. చిన్నప్పేట గ్రామంలో స్థానికులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రోడ్డు పనులను పరిశీలించారు. 2కోట్ల 94లక్షల రూపాయల నిధులతో 3.7 కిలోమీటర్ల తారురోడ్డు, సీ.సీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు ఎంత మేర జరిగాయన్నది ఆరా తీశారు. ప్రస్తుతం 3కిలోమీటర్ల మేర తారు రోడ్డు పనులు పూర్తి చేసినట్టు కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు. ఇంకా 6వందల మీటర్లు సీసీ రోడ్డు, వంద మీటర్ల బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా



జరగాలన్నారు. ఈ పనులు పూర్తైతే ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఉండవన్నారు. కాంట్రాక్టర్లు వేగంగా పని చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 1.2కిలోమీటర్ల బురుజుగుట్టపల్లి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 12లక్షలు, వెల్దుర్తి నుంచి ఎర్రోనిపల్లి వరకు 12కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 3కోట్ల 35లక్షలు, ధర్మవరం-కొత్తచెరువు రోడ్డులోని ఆమిదాలకుంట నుంచి ఒంటికొండ మీదుగా వెంకటంపల్లి వైపు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 35 లక్షల నిధులు మంజూరయ్యా యన్నారు. త్వరలో ఆ పనులను ప్రారంభించి.. వేగంగా పూర్తి చేస్తామన్నారు. ఒక కోటి 41 లక్షలతో నాగసముద్రం గ్రామంలోకి బి.టి రోడ్డు, 7గ్రామ పంచాయతీలలోని, 10 గ్రామాలలో 3.60 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. బసంపల్లి, చందమూరు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు ప్రధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ రోడ్లు వేయాలన్నది గుర్తిస్తున్నామని.. రానున్న రోజుల్లో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇంకనూ వేయవలసిన రోడ్లను గుర్తించడం జరిగింది. వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

## జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు నిరంతర పర్యవేక్షణకు జిల్లా, డివిజన్ స్థాయిలో కమాండ్ కంట్రోల్ కేంద్రాలు
కచ్చితమైన సమాచారానికి 91549 70454 నంబర్‌కు కాల్ చేయొచ్చు సహాయసహకారాల కోసం 24%శ%7 అందుబాటులో సిబ్బంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 189 పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి.
మొంథా తుపాను నేపథ్యంలోని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉన్నామని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు.
కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబుతో కలిసి సోమవారం కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ర రాష్ట్ర




ప్రభుత్వం, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శ కాలు, సూచనల ప్రకారం తుపానుతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు.
చెట్లు విరిగిపడే, వరద ముంపు సంభవించే, రోడ్లు దెబ్బతినే ప్రాంతాలను ప్రత్యేక తనిఖీల ద్వారా గుర్తించి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. జేసీబీలు, మెకనైజ్డ్ రంపాలు సిద్ధంగా ఉంచారు. ప్రమాదకరం గా ఉన్న 175 హోర్డింగ్ పాయింట్లు తొలగించగా, 30 శిథిల భవనాల వద్ద నివాసితులను సురక్షితంగా తరలించారు. లోతట్టు ప్రాంతాలు, కొండ చరియలు విరిగే అవకాశమున్న ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా ఉంచేందు కు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 189 పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వైద్య బృందాలు సిద్ధంగా ఉండగా, గర్భిణీలు మరియు తక్షణ వైద్య సహాయం అవసరమైనవారిని సమీప ఆసుపత్రుల్లో ఉంచి సేవలు అందిస్తున్నామని వివరించారు.
వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమన్వయం చేస్తూ, వరిదాణం మరియు పత్తి పంటలను సురక్షితంగా ఉంచే చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ చెప్పారు. కలెక్టరేట్, డివిజన్‌లలో కమాండ్ కంట్రోల్ కేంద్రాలు జిల్లా స్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులు 24%ఇ%7 అందుబాటు లో ఉంటారని తెలిపారు.
అపోహలను నమ్మకుండా, నిజమైన సమాచారం కోసం ప్రజలు ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే తక్షణమే బృందాలు వెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## స్త్రీనిధిలో అసిస్టెంట్ మేనేజర్ హెూదా ఉద్యోగాల ఇంటర్వ్యూ వాయిదా

### - స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.బి.డి.హరిప్రసాద్

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
స్త్రీనిధిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఇంటర్వ్యూ లను తుఫాను కారణంగా వాయిదా వేసినట్లు స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.బి.డి. హరిప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన సైక్లోన్ 'మొంథా ఎలర్ట్ నేపథ్యంలో, ఈ నెల 28 నుండి 31 తేదీలలో జరగాల్సిన అసిస్టెంట్ మేనేజర్ హెూదా ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పుడు ఈ ఇంటర్వ్యూలు డిసెంబర్ 01, 02, 03, 04 తేదీలలో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అయితే, నవంబర్ 1 నుండి 29 వరకు నిర్వహించ బడే ఇతర ఇంటర్వ్యూ షెడ్యూల్‌లలో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు ఇప్పటికే కాల్ లెటర్లు పంపించబడినట్లు, రిజిస్టర్ నంబర్ ఆధారంగా కాల్ లెటర్లు వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని హరిప్రసాద్ తెలిపారు.

## సిస్టం అడ్మినిస్ట్రేటర్, కంప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామక స్కిల్ టెస్ట్ వాయిదా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
డా.ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహించాల్సిన సిస్టం అడ్మినిస్ట్రేటర్,కంప్యూటర్ ఆపరేటర్ మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగ నియామకా లకు సంబంధించిన స్కిల్ టెస్టను వాయిదా వేసినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.వి. రాధికా రెడ్డి తెలిపారు. తాజా తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ఈ పరీక్షలను నవంబర్ 5 మరియు 6 తేదీలలో నిర్వహిం చనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నఅభ్యర్థులు ఈ మార్పును గమనించాలని రిజిస్ట్రార్ సూచించారు.

### జగ్గయ్యపేటలో శ్రీ సంతాన వేణుగోపాల స్వామిఆలయంలో

## అయ్యప్ప స్వాముల కోసం ఘన అన్నదాన కార్యక్రమం ప్రారంభం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని పురాతన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం లో, భక్తి భావంతో నిండిన ఓం శ్రీ వనపులి భక్త బృందం ఆధ్వర్యం లో అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాముల కోసం అన్నదాన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కృష్ణా జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ హాజరై భక్తుల తో కలిసి అన్నదానానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ అన్నారు: "అయ్యప్ప స్వాముల దీక్ష భక్తి, నియమ నిష్ఠల ప్రతీక. భక్తుల సేవే నిజమైన భగవంతుని సేవ. ఇలాంటి అన్నదానకార్యక్రమాలు సమాజంలో సాత్వికతను పెంపొందిస్తాయి." ఆలయ కమిటీ ఈ సేవా కార్యక్రమాన్ని ప్రతిరోజూ నిరంతరంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు, భక్తుల సంక్షేమానికి ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



## తుఫాన్ సంసిద్ధత లోపాల నివారణ చర్యలు






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు నేతృత్వంలో నందిగామ పురపాలక సంఘం లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ ప్రభావం మరియు రాబోవు 5 రోజుల భారీ వర్షాల కారణంగా జలమయం, నష్టాలు మరియు ప్రమాదాలు కలగకుండా ముందస్తుగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. **పునరావాస కేంద్రాలు** :బాబు జగజ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ (పాత బస్టాండ్) జిల్లా పరిషత్ హై స్కూల్మధిర రోడ్ లో కేంద్రీయ విద్యాలయం ఈ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, జనరేటర్లు, మంచినీరు మరియు విద్యుత్ సౌకర్యాలు సమస్యలేమి లేకుండా ఏర్పాటు చేయబడ్డాయి. అలాగే, పట్టణం లోని శిథిల భవనాలను గుర్తించి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుంది. **ఇతర చర్యలు** :ఎండిపోయిన చెట్లను తొలగించడంప్రధాన డ్రెయిన్లలో జలమయం మరియు మురుగు నీరు నిలవకుండా జెసిబి ద్వారా పూడికలు తొలగించడంసమస్యలు ఏర్పడకుండా కంట్రోల్ రూమ్ ఏర్పాటుఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కే.దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంలో రక్తదాన శిబిరం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
పోలీసు అమరవీరుల వారోత్స వాలను పురస్కరించుకొని నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో (%=ణ%) ప్రారంభించారు. పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు కూడా అందజేయబడినాయి.ఏసీపీ తిలక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రక్తదానం ప్రాణదానంతో సమానం" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, పోలీసు అమరవీరుల సేవలను నిరంతరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలన్నారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న నందిగామ పోలీస్ స్టేషన్ సిఐ వైవిల్ నాయుడు, పోలీసులు, విద్యార్థులు, మరియు ఇతర రక్తదాతలకు ఏసీపీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ, "పోలీసు అమర వీరుల స్మారక వారోత్సవాల సందర్భంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయడమే కాకుండా, అమరవీరుల త్యాగా లను స్మరించడమనిభావించాలి. పోలీస్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమే" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, ఆర్డీవో బాలకృష్ణ, సిఐ వైవియల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి, ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు రావాలి

### కలెక్టర్ లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
విపత్తు సమయంలో అన్ని శాఖలు సమిష్టిగా స్పందించాలి డివిజన్, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి ర కలెక్టర్ డా.జి.లక్ష్మీశప్రతి సచివాలయానికి ఒక పోలీసును కేటాయించాలి.ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.జేసీబీలు, డ్రోన్లు సిద్ధంగా ఉంచాలి ర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మరియు పోలీస్ కమిషనర్ ఎస్వీరాజశేఖరబాబు సంయుక్తంగా పేర్కొన్నారు ర జిల్లాలోని అన్ని శాఖల సమన్వ యంతో పని చేస్తే రాబోయే మొంథా తుపానును సమర్థవం తంగా ఎదుర్కోవచ్చని. వీరు కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, పోలీసు అధికారులతో దృశ్యమాధ్యమ



సమావేశం నిర్వహించారు.కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ర ప్రతి గ్రామం, మండలం, పట్టణం లో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫాను ముప్పు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించా లని, ఇళ్లను వదిలి రావడంలో ఇష్టపడని వారిని తుపాను తీవ్రత వివరించి ఒప్పించాలని సూచించారు. ప్రజలకు మైకుల ద్వారా సమాచారం ఇవ్వాలని, గర్భిణులు, అనారోగ్యులు వంటి వారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.తప్పుడు సమాచా రం, పాత వీడియోలతో ప్రజల ను తప్పుదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ ర కొండచరియల ముప్పు ఉన్న ప్రాంతాల్లో 365 ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న 7 ఇండ్లను గుర్తించామని తెలిపారు. ఆ ఇళ్లలోని ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.వాగులు, వంకల వద్ద ముందస్తు గా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డ్రోన్లు, జేసీబీలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు.ఖాళీ చేసిన ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారు:సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియా, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కే ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. పోసిబాబు, డిసిపిలు సరిత, తిరుమలేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వరరాజు, ఏసీపీలు భానుప్రకాశ్‌రెడ్డి, పావన్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ. రాము తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో అత్యుత్తమ సదుపాయాలు

### - పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
మొంథా తుపాను నేపథ్యంలో జిల్లా ప్రజల భద్రత కోసం కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం సుడి గాలి పర్యటన నిర్వహించారు. ప్రమాద ప్రాంతాలనుపరిశీలిస్తూ, అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన దిశానిర్దేశాలు ఇచ్చారు.విజయవాడ అర్బన్ పరిధిలోని సున్నపుబట్టీల సెంటర్, గ్రంథాలయ రోడ్ ప్రాంతంలో ఇటీవల చోటుచేసు కున్న కొండచరియల విరిగిపడిన ప్రాంతాలను కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. ఎన్.తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర "కొండ ప్రాంతాల్లో ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలి. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, బెడ్డింగ్, పారిశుద్ధ్యం వంటి అన్ని సదుపాయాలు అత్యుత్తమంగా ఉండాలి,"అని అధికారులకు సూచించారు.మొగల్రాజపురంలోని





బీఎస్ఆర్‌కే మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడివైద్యశిబిరం, సౌకర్యాలను పరిశీలించారు.అలాగే పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్ వద్ద ఉన్న విపత్తు ప్రతిస్పం దన కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. నగర పర్యటన అనంతరం వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని పరిశీలించి, "ప్రత్యేక బృందాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలి," అని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల పట్ల కూడా కలెక్టర్ దృష్టి సారించారు. "పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. వర్షపు నీరు బయటకు వెళ్లేలా డ్రెయిన్లు సిద్ధంగా ఉంచాలి. అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించాలి,"అని సూచించారు.అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది షిఫ్టుల వారీగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## యన్టీఆర్ జిల్లా అనిగండ్లపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పని సమయాల్లో మూసివేతకు స్థానికులు అసహనం




**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల లో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 27-10-2025 సోమవారం రోజు వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో వైద్యశాలను పని సమయాల్లో మూసి తాళం వేసి ఉంచారు.ప్రజలకు వైద్య సేవలు అందించ బడకపోవడం వల్ల అనారోగ్యం తో వచ్చిన వారు వెనక్కి తిరిగి వెళ్ళాల్సి వచ్చింది. అలాగే, వైద్యశాల పని సమయాల సమాచారం అందించే సమయ పట్టికలు లేకపోవడం కూడా సమస్యను పెంచింది. స్థానికులు, వైద్యుల అభావం, సమయ పట్టికల లేమి కారణం గా అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారు ఆయుష్, ఆయుర్వేద ఉన్నతాధికారులు సంబంధిత వైద్యశాల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మడకశిరలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మరియు బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణ





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
మడకశిర నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మరియు బాబు జగ్గీజీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా,ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు కావాలి గ్రీష్మ, 15 మంది ఎస్సీ శాసనసభ్యులు, మడకశిర శాసనసభ్యులు, టీటిడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు ఇతర అధికారి, ప్రముఖులు కూడా పాల్గొన్నారు.ప్రధాన ప్రసంగంలో తంగిరాల సౌమ్య: డాక్టర్ అంబేద్కర్ మరియు బాబు జగ్గీజీవన్ రామ్ దళితుల పక్షపాతం, సాధికారత కోసం సూర్యచంద్రుల వంటి వ్యక్తులు అని పేర్కొన్నారు.ఎన్టీఆర్ దళిత పక్షపాతి పార్టీ విధానాలు (కూడు, గూడు,గుడ్డ, సబ్ ప్లాన్ నిధులు, ఉచిత విద్య, విదేశీ విద్య మొదలైన కార్యక్రమాలు) స్మరణచేసినారు.గతంలో బలహీన జాతులకు నిత్యావసరాలు, సంక్షేమ పథకాలు సరైన రీతిలో ఉపయోగించబడలేదని, కొందరు నేతలు అవమానం చేశారని విమర్శించారు. భవిష్యత్తులో అలాంటి వ్యక్తులు అధికారంలో రాకుండా చూసుకో వాల్సిన బాధ్యత మనం భరిం చాల్సినదని అన్నారు.
చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తుండడం, దళిత పక్షపాతం విధానాలను ముందుకు తీసుకువెళ్ళడం గురించి గౌరవాభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఆధార్ సవరణ కోసం ప్రత్యేక శిబిరం



**బండి ఆత్మకూరు, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): –** విద్యార్థుల ఆధార్ లో తలెత్తిన సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఈనెల 23 నుంచి 29 వరకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని సంత జుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పంచాయితీ సెక్రెటరీ చౌడయ్య, వీఆర్వో నాగేశ్వరరావులు ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. బండి ఆత్మకూరు డిజిటల్ అసిస్టెంట్ శంషాద్, స్థానిక మహిళ పోలీస్ అరుణ కుమారిలు ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థుల ఆధార్ సవరణ చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల్లో కొందరికి ఆధార్ నమోదులో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా వాటి సవరణ కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి,పిఈటి కవిత, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అక్కడే ఉండి విద్యార్థులకు ఆధార్ సవరణ చేయించారు. అయితే ఆధార్ సవరణ కోసం చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు తరలిరావడం, అందులోనూ సర్వర్ బిజీ వంటి కారణాలతో కొందరు విద్యార్థులు ఆధార్ సవరణ చేయించుకోకుండా వెనుతిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలో సంత జుటూరులోనే అదనంగా మరొక రోజు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి రాజశేఖర్, ఇతర సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం





**గుత్తి అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణము లోని బాలికల పాఠశాల నందు సోమవారం హెచ్ఎం సుంకన్న, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధుబాబు ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధుబాబు, పాఠశాల హెచ్ఎం సుంకన్న మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అవి మన భావితరాలకు భవిష్యత్తునిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుంకన్న,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధుబాబు,ఫారెస్ట్ సెక్షన్ అధికారి నారపరెడ్డి, బీట్ అధికారి రమేష్ బాబు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామానికి చెందిన దుస్సా మాధవి, అమరబోయిన శిరీష, యలమందల నాగమణి, చిన్నపొంగు రాణిలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మొత్తం ?1,39,614 ఆర్థిక సాయం మంజూరైంది.వైద్య చికిత్సల కోసం ఈ నిధులు అవసరమని స్థానిక టీడీపీ నాయకులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు.ఆయన సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి దుస్సా మాధవికి 75,000, అమరబోయిన శిరీషకు 20,000,యలమందల నాగమణికి 27,114, చిన్నపొంగు రాణికి 17,500 మంజూరయ్యాయి.ఎమ్మెల్యే స్వయంగా తన నివాసంలో చెక్కులను బాధితు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డోగుపర్తి విష్ణు, యలమందల కవి, వడ్డేంపూడి సీతారాములు, కారుపాటి డేవిడ్, మల్లెల కొండయ్య, నాయిని రజిని, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
ముంచుకొస్తున్న ముంథా తుఫాను నేపథ్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సూచించారు.
సోమవారం జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తుఫాను తీరం దాటే సమయం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయా లని ఆదేశించారు. తక్కువ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే అవకాశమున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ ం డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు, ఆరోగ్యం వంటి విభాగాలు అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నాము

## : ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పార్టీ తగిన కృషి చేస్తోందని తెలిపారు.మొదటి కార్తీక సోమవారం సందర్భంగా నిర్వహించిన కార్తీకమాస దీపోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆరో డివిజన్ అధ్యక్షులు పల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సామినేని ఉదయభాను మాట్లాడుతూ ం "జనసేన పార్టీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉంటూనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోంది. అదే సమయం లో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి జనసైనికుడు అంకితభావం తో పనిచేస్తున్నాడు" అని పేర్కొన్నారు.అలాగే, ఆయన అన్నారు కార్తీక మాసం సనాతన ధర్మ విశిష్టత ను తెలియజేసే పవిత్ర మాసమని, ఈ నెలలో హిందువులు దేవుళ్లకు, దేవతా మూర్తులకు పూజలు, దీపారాధ నలు చేయడం శాశ్వత సంప్రదాయమని చెప్పారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక మహిళలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఎన్‌టీఆర్ జిల్లాలో తుపాను ముప్పు ప్రాంతాలను సంయుక్త కలెక్టర్లు, ఆర్డీవోలు విస్తృత పర్యటనలు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్లు మరియు ఆర్డీవోలు ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించారు. **కొండపల్లి :** సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ్ ముంపు పొంచి ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రజల ను అప్రమత్తం చేశారు. **తిరువూరు :** ఆర్డీవో కే.మాధురి భగత్ సింగ్ కాలనీ, గంపలగూడెం పునరావాస కేంద్రాలు, కట్టలేరు వాగు బ్రిడ్జిని పరిశీలించారు. **నందిగామ :** ఆర్డీవో కే.బాలకృష్ణ విలియమ్స్ పేట, ఊర చెరువునుపర్యవేక్షించారు. **విజయవాడ :** ఆర్డీవో కావూరి చైతన్య 46వ వార్డులోని దుర్బల భవనాలు, సితార సెంటర్ కొండ చరియల ముప్పు ఉన్న ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం తుపాను ఎదుర్కో వడానికి తీసుకున్న ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు.

# నందిగామ, కంచికచర్ల మండలా ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి సమావేశం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పార్టీ కార్యాలయం లో నందిగామ మండల స్థాయి, అలాగే కంచికచర్ల మండల పరిటాల గ్రామంలో పార్టీ నాయకులు చింతా రవీంద్ర నివాసంలో కంచికచర్ల మండల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాలకు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ డా.మొండితోక జగన్మోహనరావు హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. డా.జగన్మోహనరావు మాట్లాడుతూ, గ్రామ మరియు బూత్ స్థాయిల్లో పార్టీ కమిటీల నిర్మాణంపై దృష్టి సారించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి రెండు గ్రామాలకు ఒక పరిశీలకుడు, అలాగే నాలుగు గ్రామాల క్లస్టర్‌కు ఒక మండల స్థాయి పరిశీలకుడిని నియమించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా నందిగామలో ప్రత్యేక పూజలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థన లు చేయడం జరిగింది. ఈ పూజలు స్థానికుల కోసం శాంతి, ఐక్య భావాన్ని పెంపొందించే విధంగా నిర్వహించబడ్డాయి.

# మజ్జారి పరంధామయ్య కొత్త ఇంటి ప్రవేశ వేడుకలో సామినేని ప్రశాంత్ బాబు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, అనుమంచిపల్లి గ్రామానికి చెందిన మజ్జారి పరంధామయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తనయుడు, యువనాయకుడు సామినేని ప్రశాంత్ బాబు పాల్గొని, కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం సానుభూతి, ఆనందం మరియు సామూహిక ఉత్సాహంలో నడిచింది.

# విలేకరులపై ఎస్ఐ శ్రీనివాసులు దురుసుతనం

## - విలేకరులను దురుసుగా ప్రవర్తిస్తే సామాన్య ప్రజలు పరిస్థితి ఏంటి...?

## -ఎస్ఐ శ్రీనివాసులు పై చర్యలు తీసుకోండి -డిఎస్పీ భార్గవి కి పిర్యాదు చేసిన ఏపీయుడబ్లుజె

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 27, (రిపబ్లిక్ న్యూస్)**
విలేకరుల పట్ల ఎమ్మిగనూరు పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు దురుసుగా వ్యవహరించిన తీరు సరైంది కాదని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే ) ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బి శ్రీనివాస నాయుడు,తాలుక ప్రధాన కార్యదర్శి నాగరాజు,పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర అభ్యంతరం వ్యక్తం చేశారు.సోమవారం ఎమ్మిగనూరు డిఎస్పీ ఎన్ భార్గవి మంత్రివాడ ను కలిసి ఎస్ఐ శ్రీనివాసులు పై పిర్యాదు చేశారు. అక్టోబర్ 25 వ తేదీన ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరులు పరమేశ్వర,తిరుమల వెంకటేష్ పని నిమిత్తం ఎస్ఐ శ్రీనివాసులు వద్దకు వెళ్లారు.ఆ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు విలేకరుల వ్యవస్థ పట్ల అవనకరంగా లెక్కలేనివిధంగా మాట్లాడారు. మీ ఏవరూ స్టేషన్ కి రావడానికి మీకేమైనా కొమ్ములు ఉన్నాయా ? మీరు వస్తె పనులు చేయాలా అంటూ చిందులు వేశారు. ఇలాంటి తీరు జర్నలిజం వ్యవస్థకు అవమానకరంగా భావిస్తున్నాం. ఎస్ఐ శ్రీనివాసులు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.ఇందుకు స్పందించిన డిఎస్పీ భార్గవి మాట్లాడుతూ మీరు చెప్పిన వివరాలను విచారించి ఎస్ఐ శ్రీనివాసులు ను విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఐ లు అందుబాటులో లేరు. 3 రోజులలో సమస్యను పరిష్కారం చేస్తాం. కార్యక్రమంలో ఏపీయుడబ్లుజె నాయకులు ఉస్మాన్, మాగ్బుల్ , రాష్ట్ర సమితి సభ్యులు భీమన్న, జిల్లా సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ , వి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, నాయకులు శివ,ఆవుల శ్రీనివాసులు, తిరుమల వెంకటేష్, రవి కుమార్,బాలాజీ,గాజుల వెంకటేష్,హరి, ఎల్లయ్య ఆచారి, బనవాసి ఈరన్న, లక్ష్మన్న, రాజు, రహ్మాన్,సునీల్ , రంగన్న, ప్రసాద్, మహానంది పాల్గొన్నారు.

# నంద్యాల యువకవి, రచయితకు "అన్నమయ్య సాహితీ" పురస్కారం.

## ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్త అవార్డు గ్రహీత ఎం.ఎండి.రఫీ కి " అన్నమయ్య సాహితీ పురస్కారం".


**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల సాహితీ సంస్థలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ తెలుగు భాషా వైభవానికి కృషి చేస్తున్న అధ్యాపకులు ఎం .ఎండి రఫీకి " అన్నమయ్య సాహితీ "పురస్కారం దక్కింది. " జాతీయస్థాయిలో (%ISO%)గుర్తింపు పొందిన శ్రీ శ్రీ కళావేదిక" ప్రతిభ మీది – పట్టాభిషేకం మాది" అనే నినాదంతో సాహితీ వేత్తలను ప్రోత్సహిస్తున్న సాహితీ సంస్థ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె పట్టణములో శ్రీ రామ కమ్యూనిటీలో అన్నమయ్య సాహితీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అధ్యాపకులు ఎండి. రఫీ గారు అన్నమయ్య సాహిత్యం ఉత్సవాలలో "తెలుగు భాష మాధుర్యం" కవి తా శీర్షికను, నేటి రైతులు –వ్యవసాయం కవితా శీర్షికను, రాగయుక్తంగా చదివి సాహితీ ప్రియులను, సాహితీవేత్తలను, శ్రోతలను,ఉపాధ్యాయులను, విద్యార్థులను,అలరింపచేశారు. శ్రీ శ్రీ కళావేదిక వారు తెలుగు భాషాభివృద్ధిలో తెలుగు కళలు, సాహిత్యంలో విశిష్ట సేవలందిస్తున్న కవులకు,



రచయితలకు,కళాకారులకు, సాహితీవేత్తలకు "అన్నమయ్య సాహితీ "పురస్కారాలతో సత్కరించారు. నంద్యాల పట్టణంలో కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న ఎం ఎండి.రఫీ దశాబ్ద కాలంగా వివిధ పత్రికలకు వ్యాసాలు కవితలు రాస్తూ , ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులుగా ఉండి కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ, స్వాతంత్ర సమరయోధుల జీవిత విశేషాలు, అనేక జాతీయ నాయకుల జీవిత విశేషాలు తెలిపే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజములో మంచి యువకవిగా, రచయితగా, సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. ఎండి.రఫీ గారి "ప్రతిభను–సాహితీ సేవల" ను గుర్తించిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి, జాతీయ గౌరవ సలహాదారు రామ్మూర్తి గారు, కోఆర్డినేటర్ మోహన వల్లి,కన్వీనర్ అశోక్ కుమార్, రిటైర్డ్ విద్యాధికారి గోపాల కృష్ణ , తదితరులు లిఅన్నమయ్య సాహితీ" పురస్కారము ప్రదానం చేసి ఎం.ఎండి.రఫీని జ్ఞాపిక,శాలువా సన్మాన పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. పురస్కారం అందుకున్న ఎండి.రఫీని నంద్యాల వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు డాక్టర్ రవీంద్రనాథ్‌సమ్మద్,
డా,,హయగ్రీవాచార్యులు, డా,,గెలివిసహదేవుడు, డా,,రమణమూర్తి , శ్రీనివాసమూర్తి, డాక్టర్ ఉదయ్ శంకర్ ,మూర్తుజా, ఉత్తమ ఉపాధ్యాయులు,శేష ఫణి,మహబూబ్ బాషా శ్రీనివాసరెడ్డి,తదితరులు అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లాలోని బాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 4,26,627లక్షల చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో పంపిణి చేశారు. నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ బి. రాజేష్ కు రూ. 20,227వేలు, కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ. 43,734 వేలు, మిద్దూరు గ్రామానికి చెందిన టి. వేధవతమ్మకు రూ. 81,000



వేలు, ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చెందిన రాజశేఖరరెడ్డి కి రూ. 1,00,597 లక్షలు, కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన బోయ అరుణ కు రూ. 1,17,00 లక్షలు, ప్రకాష్ నగర్ కు చెందిన జే. లక్ష్మణ్ కు రూ. 63,368 వేలు, మొత్తం రూ. 4,26,627 లక్షల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పరిగణలోకి తీసుకొని బాధితులకు అండగా నిధులు విడుదల చేయడం సంతోషకరం అన్నారు. బాధితులు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో "డాక్టర్స్ కాఫీ క్లబ్" ప్రారంభం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు వైద్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డాక్టర్స్ కాఫీ క్లబ్ ను ఆసుపత్రి సూపరిండెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మరియు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.
సూపరిండెండెంట్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
"ఈ కాఫీ క్లబ్ ద్వారా వైద్యులు, పీజీ విద్యార్థులు రోజువారీ వైద్య సేవల నడుమ కొంత విశ్రాంతి తీసుకొని స్నేహపూర్వక వాతావరణంలో ఆలోచనలు పంచుకునేందుకు అవకాశం లభిస్తుంది," అని తెలిపారు.
ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ
"డాక్టర్స్ కాఫీ క్లబ్ వైద్యుల మధ్య పరస్పర ఆలోచనల పంచుకోవడానికి, అనుభవాల మార్పిడి కోసం వేదికగా మారుతుంది. ఇది వైద్య సిబ్బందిలో సమిష్టి భావనను పెంపొందించి, రోగి సేవలకు మరింత శక్తినిస్తుంది," అని పేర్కొన్నారు. వైద్యుల కోసం అందమైన వాతావరణంలో ఈ కాఫీ క్లబ్ ఏర్పాటు చేయడం పట్ల ఏపీ జీడీఏ అసోసియేషన్ వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంసి వైస్ ప్రిన్సిపాల్ డా. సాయి సుధీర్, ఆసుపత్రి ఇన్‌చార్జ్ సిఎస్ఆర్ఎంఓ డా. వెంకటరమణ, ఏపీ జీడీఏ ప్రెసిడెంట్ డా. బ్రహ్మాజీ మాస్టర్, డా. నాగేశ్వరరావు, డా. విజయ్ శంకర్, డా. ధమామ్ శ్రీనివాసులు, డా. రామ్ శివనాయక్, డా. రామకృష్ణ నాయక్, డా. మహేశ్వర్ రెడ్డి, డా. ప్రశాంత్, పీజీ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖా అధికారి మొంథా తుఫాన్ హెచ్చరిక

## -డి ఎం హెచ్ ఓ డాక్టర్ భాస్కర్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27 )**
జిల్లాలో భారీ వర్షం హెచ్చరిక నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, .ఈ లోగా ప్రసవాలు జరిగే గర్భిణీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అంటువ్యాధులు ప్రబలకుండా అత్యవసర స్పందన బృందాలతో పర్యవేక్షిస్తున్నామని, కుక్క కాటు,పాము కాటు మందులు అత్యవసర మందులు, సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఐదు రోజులు ఎవరికి సెలవులు లేవని ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ భోజనానికి తినడానికి ముందు, మలవిసర్జనకు వెళ్లి వచ్చిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టాలి, భోజనం చేస్తున్నప్పుడు పదార్థాల మీద ఈగలు వాలకుండా జాగ్రత్త పడాలి. వ్యాధుల బారిన పడకుండా కాచి చల్లర్చిన నీటిని త్రాగాలని, తాజా ఆహారం తినాలని ,నీటి నిలువలతో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
నీళ్ళలో పడి చచ్చిన జంతువులను, చేపలను, కోళ్ళు మొదలైన వాటిని తినరాదని, ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ..వాంతులు, వీరేచనాలు అవుతున్న సందర్భంలో తమకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కాని లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ లేదా తమకు సమీపంలో గల వైద్య, ఆరోగ్య శాఖా ఉద్యోగిని కాని వెంటనే సంప్రదించి మందులు తీసుకోవాలని..వైద్య ఆరోగ్య శాఖా వారు ఇచ్చిన సలహాలను, చికిత్స పద్ధతులను పాటించాలని తెలియజేశారు.

# ఎమ్మిగనూరు నుండి కోసిగి రోడ్డు వేయాలని కలెక్టర్ కి వినతపత్రం

## -జైబీమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):**
కర్నూలు జిల్లా కలెక్టర్ ని కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి వయా గొల్లల దొడ్డి, జగ్గాపురం, కంపాడు, బాపురం, మురవని, కమ్మలదిన్నె, జాలవడి, మాలపల్లి,కోసిగిల వరకు 20 సంవత్సరాలనుండి గుంతల రోడ్డుతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకోని ఎమ్మిగనూరు, మంత్రాలయం ఆర్ అండ్ బి, డిఈ, ఏఈ లుపై చర్యలు తీసుకొని, తక్షణమే రోడ్డు వేసి, ప్రజా సమస్యల పరిష్కార అర్జీని బాధితులకు తెలియకుండా పరిష్కారం అయిందని తప్పుడు సమాచారం పంపిస్తున్న పైన పేర్కొన్న అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని మాడ్లడి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి వయా గొల్లల దొడ్డి, జగ్గాపురం, కంపాడు, బాపురం, మురవని,కమ్మలదీన్నే, జాలవడి, మాలపల్లి,కోసిగి వరకు గత 20 సంవత్సరముల నుంచి తారు రోడ్డు గుంతల మయంగా మారి, గర్భవతులకు, అత్యవసర చికిత్స పొందే వారికి, ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు, ఈ రోడ్డు చాలా శాపంగా మారిపోయింది. ఎంతోమంది ఈ రోడ్డు బాగా లేకపోవడంతో ప్రయాణానికి ఆలస్యమై,ఎన్నో ప్రమాదాలు జరిగి, చాలామంది కూడా మరణించడం జరిగింది.దీనిపైన పలుమార్లు ప్రజా సంఘాలు, నాయకులు, ధర్నాలు, అర్జీలు ఇచ్చినప్పటికైన ఎమ్మిగనూరు, మంత్రాలయం ఆర్ అన్డ్ బి, డిఈ, ఏఈ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తూ, మొద్దు నిద్రపోతూ, ప్రజా సమస్యల పరిష్కార అర్జీని బాధితులకు తెలియకుండా తప్పుడు సమాచారాన్ని అందిస్తూ,ఇటు వెళ్లే ప్రయాణికులు వేలాదిమంది రోజు అయ్యే దేవుడా ఈ రోడ్డుకి ఎప్పుడు మోక్షం వస్తుందని, దేవుడే ఈ రోడ్డు నుండి రక్షించాలని మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అయిన తమరు జోక్యం చేసుకొని ఎమ్మిగనూరు, మంత్రాలయం ఆర్ అన్డి బి, డిఈ, ఏఈ లపై చర్యలు తీసుకొని, తక్షణమే ఎమ్మిగనూరు నుండి కోసిగికి వెళ్లే తార్ రోడ్డును వేసి, ప్రయాణికులు ప్రాణాలను కాపాడాలన్నారు.

# మాదిగ సోదరులు చెలో ఓర్వకల్లు నుండి హైదరాబాదుకు పెద్ద ఎత్తున కదలి పోదాం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**
నవంబర్ 1వ తారీఖున ఓర్వకల్లు మండలం లో ఉన్నటువంటి అన్ని గ్రామాల మాదిగలు పెద్ద ఎత్తున కదలి రావాలని ఎమ్మార్పీఎస్ ఓర్వకల్లు మండల అధ్యక్షులు బొగ్గుల మహేంద్ర బాబు మాదిగ పిలుపునివ్వడం జరిగింది పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 1వ తారీఖున రెండు రాష్ట్రాల మాదిగ మాదిగ ఉప కులాలు పెద్ద ఎత్తున ఈనెల 07/10/2025 నాడు బిఆర్ గవాయి ని అగౌరపరిచే విధంగా ఆయనపై సుప్రీంకోర్టు లాయర్ రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసరడం జరిగింది, కనుక అతనిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని నవంబర్ 1వ తారీఖున హైదరాబాద్ నగరంలో మాదిగ మాదిగ ఉపకులాలు నిరసన ర్యాలీని చేపట్టడం జరిగింది కనుక ఓర్వకల్లు మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఓర్వకల్లు మండల అధ్యక్షులు బొగ్గుల మహేంద్ర బాబు మాదిగ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి కాశపోగు సూరి మాదిగ మరియు ఓర్వకల్లు మండల సీనియర్ నాయకులు గుండమయ్య మాదిగ మరియు ఓర్వకల్లు మండల ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి బోల్లెపోగు లక్ష్మణ్ మాదిగ మండల కార్యదర్శి కానుగల సుధీర్ మాదిగ సోదరులు భారీ ఎత్తున కదలి రావాలి విజయవంతం చేయాలి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాల్వబుగ్గ శ్రీశ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పాణ్యంమాజీ ఎమ్మెల్యే





**ఓర్వకల్లుప్రతినిధి, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం,ఓర్వకల్లు మండలం : కాల్వబుగ్గ గ్రామంలో శ్రీశ్రీ షిరిడిసాయిబాబా మందిరంలో హైదారాబాద్ నుంచి శబరిమలకు కాలినడకన వెళ్ళే అయ్యప్ప స్వాములకు మణిదీప్ రెడ్డి ,యశ్వంత్ రెడ్డి ,నితిన్ రెడ్డి బిక్ష ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు యువనాయకుడు కాటసాని శివ నరసింహారెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరియు కాటసాని అభిమానులు

# పేద ప్రజలకు వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## ఆరోగ్యశ్రీ వైద్య సేవలు యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి %-% ఏఐవైఎఫ్ డిమాండ్






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
కూటమి పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరమైందని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు. మాట్లాడుతూ "కూటమి పాలకుల అసమర్థత, నిర్లక్ష్యం వల్ల పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు దూరమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ?2700 కోట్ల ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు. అలాగే అక్టోబర్ 10 నుండి ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ వైద్యసేవలు నిలిపివేసినా, ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు."పేద ప్రజలకు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయం. ఆరోగ్యశ్రీ సేవల పట్ల నిర్లక్ష్యం వల్ల ఏ ప్రాణ నష్టం జరిగినా అది రాష్ట్ర ప్రభుత్వ హత్యగానే పరిగణించబడుతుంది" అని హెచ్చరించారు.ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసి వైద్యసేవలు యథావిధిగా కొనసాగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు చంటి, కృష్ణ, రవి, శివ, అఖిల్, రాజ్ కుమార్, హుస్సేన్, రసూల్, ప్రభాకర్, సూర్య మధు, శీను, బాలకృష్ణ, నరేష్, శివుడు, రంగన్న, సుంకన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా రహిత కర్నూలు మరొక ముందడుగు

## రుణ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి - బంగారుపేట లబ్ధిదారులకు జీవనోపాధి సాయం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)**
అక్రమ మద్యం కార్యకలాపాలను మానేసిన 10 మందికి 20 లక్షల విలువైన ఆటోలు, రుణ చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి
ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల్లో లబ్ధిదారులను ప్రోత్సహించే ప్రయత్నాలు ఎక్సైజ్ శాఖ, పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్త చర్య
కర్నూలు నగరంలోని బంగారుపేట ప్రాంతాన్ని నాటుసారా రహితంగా నిలబెట్టుకునే కృషిలో భాగంగా, అక్రమ మద్యం తయారీ కార్యకలాపాలను మానేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం చేతగాన సహాయం అందిస్తోంది. ఈ నేపథ్యంలో నేడు కర్నూలు కలెక్టర్ మేడమ్ లబ్ధిదారులకు మొత్తం 20 లక్షల రూపాయల విలువైన సహాయాన్ని పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో 5 మందికి ఆటోలు, మరి 5 మందికి స్వయం ఉపాధి రుణ చెక్కులు ఇవ్వడం జరిగింది.

**లబ్ధిదారుల జాబితా క్రింద ఇవ్వబడింది:**


**ఆటోలు పొందిన వారు**

నీలి షికారి షావుద్ ,షికారి సుధాకర్
నీలి షికారి కాశి,నీలి షికారి శివమణి
నీలి షికారి అజయ్,రుణ చెక్కులు పొందిన వారు
షికారి వినోద్,నీలి షికారి నానా సింగ్
నీలి షికారి హరిప్రసాద్,నీలి షికారి గౌనేరు
నీలి షికారి పృథ్వి ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ (ఎన్ఫోర్స్మెంట్) ఎం. సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ చంద్రహాస్, ఎస్ఐలు రెహానా, వెంకటరాజు, నవీన్ బాబు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శృతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు బంగారుపేట ప్రాంత ప్రజలకు నాటుసారా తయారీ పూర్తిగా మానేసి, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశాయి. ఆసక్తిగల వారు తమ నైపుణ్యాల ప్రకారం స్వయం ఉపాధి అవకాశాలను పొందేందుకు జాబితా సమర్పించవచ్చని అధికారులు సూచించారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నాడు, నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమమహేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



# కర్నూలుపట్టణం లోని బాలజి జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలి





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్)**
, స్థానిక కర్నూలు పట్టణంలోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న బాలాజీ జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్య వేదిక లో కలెక్టర్ కి అలాగే ఆర్ ఐ ఓ కి వినతిపత్రి ఇవ్వడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్థానిక కర్నూలు పట్టణం లోని బాలజీ జూనియర్ కళాశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నుండి పూర్తి స్థాయి లో అనుమతులు లేకుండ ఇష్టానుసారంగా నిబంధనలకు వెతిరేకంగా ఒక పార్ట్మెంట్ లో కళాశాలను నిర్వహిస్తూ, ప్లే గ్రౌండ్ లేకుండా, పార్కింగ్ లేకుండా శానిటేషన్, మునిపాలిటీ పర్మిషన్ లేకుండా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు కూడా చదువు లో బాగమని తెలిసి కూడా విద్యార్థులకు %PET% >±" %PD% గాని (వ్యాయమ ఉపాధ్యాయులు ) నియమించకుండా కేవలం దనార్జనె దెయంగా వ్యవహారిస్తున్నారని అన్నారు.అంతే కాకుండా ప్రభుత్వం నుండి విద్యార్థులకు ఒక సెలబస్ బోదిస్తామని అనుమతి తీసుకోని ప్రభుత్వం అనుమతి ఇవ్వని %IIT, JEE, MAINCE,NEET%, లాంటి ఆకర్షనీయమైనటువంటి కోర్సుల పేరు చెప్పి విద్యార్థుల దగ్గరుండి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ, ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అటువంటి ఫైర్ సేఫ్టీ లేకుండా హాస్టల్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యార్థుల దగ్గరుండి వేలకు వేలు ఫీజు చేస్తూ కేవలము విద్యను వ్యాపారం చేస్తూ డబ్బే ధ్యేయంగా కళాశాలలు నిర్వహిస్తున్నటువంటి బాలజీ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో నాయకులు నాగరాజు. అది. రామ్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ కోచింగ్ సెంటర్లపై కలెక్టర్ ఆగ్రహం

**-విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పదిరోజులలో చర్యలు -కోచింగ్ సెంటర్లు ను మూసివేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ సిరి**

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 27,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లపై విచారణ జరిగి నెలలు గడుస్తున్న పట్టించుకోని డిఈఓ పై చర్యలు తీసుకుని నవోదయ కోచింగ్ సెంటర్లను మూసివేయాలంటూ ఈరోజు విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది కావున కలెక్టర్ దీనికి స్పందించి డీఈఓ గారిని పిలిచి ఆయన పైన ఆగ్రహానికి గురి కావడం జరిగింది మీరు పది రోజుల్లో గా ఆ నవోదయ కోచింగ్ సెంటర్లలో ఎంతమందివిద్యార్థులు ఉన్నారో వారు ఏ ఏ పాఠశాలలో చదువుతున్నారో ఆయా పాఠశాల హెచ్ఎం లకు ఎంఈఓ ల ద్వారా నోటీసులు జారీ చేయమని అదేవిధంగా అక్రమంగా నడుపుతున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఆమె ఆదేశించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఆర్ఫిది ఉదయ్ శేఖర్



రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ నా విక్టరీ,టాపర్, విన్నర్, గురు, సాయివిజ్ఞాన్,వి,ఆజాద్ తదితర నవోదయ కోచింగ్ సెంటర్లు విద్యార్థుల ప్రాణాలను హరించి వేస్తున్నారు అని కాకుండా ఈ కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చాలా మానసికా ఉల్లాసాన్ని దూరం చేసి తమ స్వలాభం కోసం తమ జేబులను నింపుకోవడానికి విద్యార్థుల ను ఇబ్బంది పెడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా విద్యార్థులకు సరైన వసతి మరియు నాణ్యమైనభోజనం కల్పించకపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి 70 వేల నుండి 80 వేల వరకు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం జరుగుతుందని మరియు పాఠశాల సమయంలో పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్ లో ఉండడం జరుగుతుందని ఇది ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారు మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదు అని వారు హెచ్చరించారు ఇకనైనా అధికారులు స్పందించి ఈ కోచింగ్ సెంటర్ల దందాను మరియు కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి ..

**పీజీఆర్ఎస్ ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 27)** జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో హౌసింగ్, పీజీఆర్ఎస్, ఆడిట్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.



ఇళ్ల నిర్మాణాల్లో ఎక్కడైనా జాప్యం జరుగుతుంటే సంబంధిత అధికారులు స్వయంగా స్థలాలను సందర్శించి, సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదులను నాణ్యతతో, సమయానికి పరిష్కరించాలని సూచించారు. ఆడిట్ పెండింగ్ అంశాలను త్వరగా పూర్తి చేయాలని, సిఎమ్ఓ గ్రీవెన్స్‌లో ఉన్న అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో గుంతలు పడిన లేదా దెబ్బతిన్న రోడ్ల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపాలిటీలలో పారిశుధ్య పరిస్థితులు సరిగా లేవని పేర్కొంటూ, తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా పరిషత్ సిఇఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన డ్రైవర్ కు జైలు శిక్ష

**రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి**

**ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో సోమవారం ఆళ్లగడ్డ పట్టణ ఎస్సైలు సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ గుర్రం భాస్కర్ నరసాపురం గ్రామం, రుద్రవరం మండలం అనే వ్యక్తిని ఆళ్లగడ్డ, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా, గౌరవ మెజిస్ట్రేట్ స్కూల్ బస్సు డ్రైవర్ అయిన గుర్రం భాస్కర్ కు 10 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ మోటారు వాహన చట్ట నిభందనలు అతిక్రమించి వాహనం నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 140 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఫిర్యాదిదారుల నుంచి 140 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్)** :ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రజల నుండి సేకరించే అభిప్రాయాల ప్రక్రియలో నంద్యాల జిల్లా రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం, ప్రజాభిప్రాయ సేకరణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలైన రెవెన్యూ, సర్వే, గృహనిర్మాణం, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పింఛన్ పంపిణీ, కాలుష్య నియంత్రణ, ఆరోగ్య సేవలు, తదితర విభాగాల్లో ప్రజాభిప్రాయ సేకరణలో అసంతృప్తికర స్పందనలు రాష్ట్ర స్థాయిలో నమోదైన నేపథ్యంలో సంబంధిత అధికారులు సమన్వయంతో సరిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలు ప్రభుత్వ సేవలను ఎలా అనుభవిస్తున్నారన్నదానికి ప్రతిబింబమని ప్రతి అధికారి తమ పరిధిలోని సచివాలయాల పనితీరును సమీక్షించి, తగు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 13 సచివాలయాలు ప్రజాభిప్రాయ సేకరణలో దిగువ స్థానంలో ఉన్నాయని, ఇది సిబ్బంది పనితీరు అసంతృప్తికరంగా ఉన్నట్లు స్పష్టం అవుతోందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పరిస్థితి కొనసాగితే, ఆయా సచివాలయ సిబ్బందిపై, సంబంధిత తహసీల్దారులు, ఆర్డీవోలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదన్నారు. పనితీరు మెరుగుపరుచుకుని ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డోన్, బేతంచర్ల, ఆత్మకూరు మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు అసంతృప్తికరంగా ఉన్నట్లు ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైనట్లు తెలిపారు. పారిశుధ్య కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తూ, ప్రతీ మున్సిపాలిటీ మరియు గ్రామ సచివాలయ పరిధిలో రోజువారీ శుభ్రత పనులను పర్యవేక్షించాలన్నారు. ప్రజల అభిప్రాయాల ద్వారా ప్రభుత్వ పథకాల పనితీరు అంచనా వేయబడుతుందని, అందుకే ప్రతి శాఖ ప్రజల సంతృప్తిని లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడానికి అధికారులందరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి

**రీ ఓపెన్ అయిన దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయండి**

**పిజిఆర్ఎస్‌కు 282 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత రెండు వారాల్లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 481 ఉన్నాయని... ప్రధానంగా రెవెన్యూ, సర్వే విభాగాల్లో అధికంగా ఉన్నాయని వెంటనే స్పందించి క్లియర్ చేయాలని తాసిల్దార్లు, ఆర్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ స్వీకరణ 39 శాతం మాత్రమే ఉందని 50 శాతానికి పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గడువులోపు పరిష్కరించాల్సిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న ఆడిట్ పై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:**

ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పి. సుగణ వారి తండ్రి పేరున సర్వే నంబర్ 594లో రెండు ఎకరాల విస్తీర్ణంలో పొలం ఉందని, ఆ భూమిని కొంతమంది ఆన్లైన్‌లో తమ పేరుతో మార్చుకున్నారని, సదరు భూమిని పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. పగిద్యాల మండలం వీరాపురం గ్రామానికి చెందిన ఎస్. నరసరావుకు చెందిన భూమిని నీలం సంజీవ రెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకున్నారని, అందుకు నష్టపరిహారం కింద ఉద్యోగావకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఆళ్లగడ్డ మండలం ఆర్. పాపంపల్లికి చెందిన బి. మోహన్ రెడ్డికి పి. చింతకుంటలో ఒక ఎకరా భూమి ఉందని, అయితే ఆన్లైన్‌లో 90 సెంట్ల భూమి మాత్రమే నమోదైందని, మిగతా భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో చేర్చాలంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 282 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ జారీ చేసారు.

# భారీ వర్షాలకు జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలి

**ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోత వాయిదా వేసుకోవాలని సూచన**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**"మొంథా" తుఫాను ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలందరినీ అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో తుఫాన్ ప్రభావ భద్రతా చర్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను కాకినాడ%-%విశాఖపట్నం మధ్య తీరం దాటుతుందని, దాని ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాపైనా ఉండే అవకాశముందని అన్నారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 30 శాతం మొక్కజొన్న కోత జరగగా, అధిక తేమ కారణంగా పంటలకు తక్కువ ధరలు పడే అవకాశం ఉందని, వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు పంట కోత వాయిదా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, ముఖ్యంగా ఆత్మకూరు పట్టణంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందేలా చర్యలు చేపట్టాలని, అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని ఆమె సూచించారు. అదే విధంగా ఆర్ఓ ప్లాంట్లలో క్లోరినేషన్ నిర్వహించడమే కాకుండా ఫిల్టర్ మెంబ్రేన్లను శుభ్రపరచాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో ప్రమాదావస్థలో ఉన్న మట్టి మిద్దెల్లో నివసించే ప్రజలకు నోటీసులు జారీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కెనాల్స్, చెరువుల వద్ద గండి పడిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఇసుక సంచులు వంటి అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, అధిక వర్షపాతం నమోదైతే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆధార్ అప్‌డేట్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఆధార్ వివరాలు సరిచేయని వారు తప్పనిసరిగా బయోమెట్రిక్, చిరునామా తదితర వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఈ-కెవైసీ పూర్తి చేసి ప్రభుత్వ లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, వర్షాల వల్ల నష్టపోయే పంటలపై ఈ-క్రాప్ నమోదు ఆధారంగా నష్టపరిహారం అంచనా వేయగలమని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు జారీ చేసే అపార్ ఐడీలు కూడా ఈ క్యాంపుల్లో పొందేలా అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.

# మహానందిలో భక్తజనసందడి

**- అభిషేక ప్రియుడు...మహానందీశ్వరుడు**

**- భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతాలు**

**- కళ్యాణ మండపంలో సామూహిక అభిషేకాలు**

**మహానంది, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** కార్తీక మాసం, మొదటి సోమవారం సందర్భంగా మహానంది ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామున నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ముందుగా కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తిరుపతి పర్యవేక్షించారు భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా సామూహిక అభిషేకాలు, కేదారేశ్వర నోములు నోచుకున్నారు. స్థానిక కల్యాణ మండపం, నాగులకట్ట ప్రాంగణంలో ఆలయ వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు భక్తుల చేత అభిషేకాలు, నోములు చేయించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులు మహానందిలోని ధ్వజస్తంభం, నంది స్తూపం, నాగుల కట్ట ప్రాంగణాల్లో కార్తీక దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంతేశ్వర రాజు, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్యలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. పలు ప్రాంతాలకు చెందిన వివిధ సేవా సంస్థల సమితి సభ్యులు తమ వంతు సేవలు అందించారు. ఉదయం నుంచి ప్రారంభమైన దర్శనం రాత్రి వరకు నిర్విరామంగా కొనసాగింది.











printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూత్ ఫర్ సేవా, స్టేట్ స్ట్రీట్ సేవలు అభినందనీయం.

**టివివి రాష్ట్ర కార్యదర్శి కే రవీందర్ గౌడ్ -విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ**




**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**పేద విద్యార్థుల కోసం యూత్ ఫర్ సేవా మరియు స్టేట్ స్ట్రీట్ సేవలు అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయం అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం దుద్యాల మండలం నాస్కాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉంచితంగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ..ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలతో పాటుగా అదనంగా ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం వల్ల బడులకు వచ్చే పిల్లల సంఖ్య పెరుగుతుందని అదేవిధంగా తోటి విద్యార్థులలో ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని మరియు చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. మీరు అందిస్తున్న సేవలు సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు.కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లలకు ఇలాంటి సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందిని రెడ్డి గౌరారం గోపాల్, రాములు దుద్యాల ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు , నరేందర్ గౌడ్ అంజిలప్ప నరేష్, భవాని, శకన్నప్ప తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలి

**వృత్తి యందు నిబద్ధత, బాధ్యత క్రమశిక్షణగా విధులు నిర్వహించాలి**

**మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం కలెక్టర్**

**మెదక్ నూతన ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన వారితో జిల్లా కలెక్టర్ చిట్ -చాట్**






**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్)**
పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు.కొత్తగా కేటాయించబడిన %MPDO% పేరు బాధ్యతలు చేపట్టిన వారిలో
1) తూప్రాన్ (%ు%.శాలిక తేలు),( 2)నార్సింగి %జ%.(ప్రీతి రెడ్డి),(03) వలుస శ్రేయంత్ హవేలీ ఘన్పూర్,(04)బానోత్ ప్రవీణ్ (చిలిపిచేడ్),( 05)%జ.ష్ట్ర% వేద ప్రకాశ్ రెడ్డి (అల్లాదుర్గ్) ఈ ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగాఈరోజు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# రోడ్డును వెంటనే బాగుచేయాలి

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**





**యాలాల అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
యాలాల మండలం లోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా నుండి దేవనూరు వరకు గల రోడ్డును చూస్తే భయమేస్తుందని, గుంతలుగా మారిన రోడ్డు ను వెంటనే బాగు చేయాలని లేనిచో మండల ప్రజలచే తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ను ముట్టడిస్తామని ప్రజా సంఘాల నాయకులు, ఆటో యూనియన్ నాయకులుడిమాండ్ చేశారు. సోమవారం యాలాల ఎంపీడీఓ కార్యాలయం లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో అధికారులకుగుంతల మయమైన రోడ్డు పరిస్థితి పై , వెంటనే రోడ్డు వేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మండలకేంద్రంలో లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా నుండి దేవనూరు వరకు గల రోడ్డు గుంతలు గా మారి,వాహనాలు రాకపోకలకు ఇబ్బంది గా మారాయని, ఈ రోడ్డు మీదుగా ప్రయాణించాలి అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాలని, మండిపడ్డారు ఈ రోడ్డు పాడై పోవడానికి ప్రధాన కారణం ఈ మార్గం లో గల ఫ్యాక్టరీ కి భారీ వాహనాలు అధిక లోడ్ తో ప్రతీ రోజు వస్తూ ఉంటాయని వీటి వల్ల అంతంత మాత్రమే ఉన్న రోడ్డు అధిక లోడ్ తో వచ్చే వాహనాల వల్ల పూర్తిగా దెబ్బతిని వాహన దారులు ఈ రోడ్డు పై ప్రయాణించాలి అంటే జంకుతున్నారని ప్రతీ రోజు ఏదో ఒక ప్రమాదం జరిగి ఎందరో ఆసుపత్రి పాలవుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా మరియు శాసన సభ స్పీకర్ ప్రాతినిధ్యం వాహిస్తున్న వారు, తాండూర్ ఎమ్మెల్యే అధికార పార్టీ కి చెందిన నాయకులు అయి ఉండి కూడా నియోజకవర్గం లోని రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే ఏమనుకోవాలని ఏద్దేవా చేశారు. కావున వెంటనే ఈ రోడ్డును కొత్తగా వేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కే. వీ. పీ. ఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య ఆటో యూనియన్ తరుపున స్టూడెంట్ బాలు, మోహన్, పల్లె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**
దాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం మెదక్ మండలం రాయనపల్లి గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొన్నిగోలు సెంటర్ ను పరిశీలించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూఅన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లా లో498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు .అధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించామన్నారు . ఏ రోజు కా రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

# డీజేఎఫ్(డబ్ల్యూ) జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి



**మల్లాపూర్ అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (వర్కింగ్) యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా, అప్పం చిన్నారెడ్డి (జనం పవర్ దినపత్రిక మెట్ పల్లి,ఆర్ సి) మరియు రాష్ట్ర ఐపీఎస్ అధికారి ఐజిపి రమేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నందున, మోర సతీష్ (జ్యోతి తెలంగాణ దినపత్రిక మల్లాపూర్ మండల రిపోర్టర్) ఇరువురిని మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జలపతి రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులంటే ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారదుల లాంటివారని, నిజాన్ని నిర్భయంగా రాయగలిగిన వారే నిజమైన పాత్రికేయులని తెలియజేశారు. అదేవిధంగా మల్లాపూర్ మండలం నుండి అప్పం చిన్నారెడ్డి డీజేఎఫ్(డబ్ల్యూ) జిల్లా అధ్యక్షుడు కావడం, మోర సతీష్ ఐజిపి రమేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మల్లాపూర్ మండలానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్ నూతిపెల్లి రాజం, శ్రీనివాసరెడ్డి, లక్పతి రెడ్డి, గడ్డం మైపాల్ రెడ్డి, సిరిపురం రవీందర్, గాజుల రాజారెడ్డి, బోదాస్ నరసయ్య, మకిలి శ్రీనివాస్, రామ లక్ష్మణ్, మాట్ల సోమయ్య, గోట్టి పడత రమేష్, తిరుమల రాజేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్, క్యాతం సురేష్ రెడ్డి, మండే గంగారెడ్డి, ఎర్ర భూమయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింధు డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనాలు నాటకాలు -విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ కచ్చితంగా చేయాలి.**









**తాండూరు అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలోనీ సింధు డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని తులసి గార్డెన్ నందు ఈ వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ హాజరయ్యారు. కళాశాల ఫౌండర్ రంగారావు, కరస్పాండెంట్ విజయ దేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో విద్యార్థులు ఆటపాటలతో,నాటకాలతో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అందుకు తాను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని అన్నారు. అప్పుడే వారికి విలువ ఉంటుందని అన్నారు. అలాగే కళాశాల ఫౌండర్లు విజయ దేవి రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయడం తో విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాన్ని చేరువవుతారని అన్నారు. అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. అలాగే వారి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.
అలాగే డిగ్రీ రిజల్ట్ లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్, డైరెక్టర్ సింధు విద్యార్థులు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



# భద్రతా పరికరాలు లేకుండా పనిచేస్తున్న క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యానికి మరో కార్మికుడు బలి

**-ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్**





**%ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం అక్టోబర్27 (రిపబ్లిక్ న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దనబండ గ్రామంలోని ఆర్.పి.ఆర్ క్వారీలో దారుణ ప్రమాదం జరిగింది. బ్లాస్టింగ్ కోసం కొండపై గాతాలు తవ్వుతున్న సమయంలో పై నుండి కిందపడిన కార్మికుడు తీవ్రంగా గాయపడి, ఆస్పత్రికి తరలించే మార్గమధ్యంలోనే మృతి చెందాడు.మృతుడిని కాచవరాకు చెందిన ఉప్పుతల కృష్ణగా గుర్తించారు.ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (%×ఖీఖ%) నాయకులు, భద్రతా పరికరాలు లేకుండా కార్మికులను పనిచేయించడమే ఈ దుర్ఘటనకు కారణమని తెలిపారు. యూనియన్ తరఫున మృతుడు ఉప్పుతల కృష్ణ కుటుంబానికి ?25 లక్షల నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

**యూనియన్ డిమాండ్లు ::**భద్రతా పరికరాలు లేకుండా పనిచేస్తున్న క్వారీలను తక్షణమే నిలిపివేయాలి.
ప్రతి క్వారీ లో భద్రతా ప్రమాణాలు, పర్మిషన్ల స్థితి పై సమగ్ర విచారణ జరపాలి.ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే నామమాత్రంగా చెకింగ్ చేసే అధికారుల నిర్లక్ష్యాన్ని అరికట్టాలి.క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యంతో కార్మికుల ప్రాణాలు బలైపోతు న్నప్పటికీ, బాధితకుటుంబాలకు సరైన న్యాయం జరగడం లేదని ఐఎఫ్టియు నాయకులు తీవ్రంగా విమర్శించారు. కార్మికులను భయాందోళనకు గురిచేస్తూ, వారి జీవనోపాధిని లాగేస్తున్న యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరికృష్ణారెడ్డిబిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లాఉపాధ్యక్షులుఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కొప్పుల కుమార్దనబండ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవీంద్రదనబండ క్వారీ కార్మికులుచివరగా, ఐఎఫ్టియు నాయకులు అధికారులను విజ్ఞప్తి చేశారు ు కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించడం లో మరింత కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా నడుస్తున్న క్వారీలపై కఠినమైన చర్యలు చేపట్టాలి

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సింగారం ఓం ప్రకాష్



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27( రిపబ్లిక్ న్యూస్)**
ప్రచారంలో పాల్గొన్న సింగారం ఓం ప్రకాష్ న్యాయవాది తెలంగాణ ఉద్యమకారుడు మరియు చిన్నగల్ల గిరిబాబు అమీన్పూర్ బిఆర్ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి అయినటువంటి మాగంటి సునీత గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఈ గెలుపును కెసిఆర్ కి అందించి రాక్షస పాలన అయినటువంటి కాంగ్రెస్ పాలనను ఓడించే విధంగా ప్రజలలో చైతన్యం నింపి కాంగ్రెస్ ప్రభుత్వ అమలు కానీ హామీలను ఇంటింటికి గుర్తు చేస్తూ ఇంటింటికి చేరవేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయడం అయినది

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**రాయికల్ పట్టణం అక్టోబర్ 27:( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధి లోని పీపీసీ రాయికల్, పీపీసీ శివాజీనగర్, పీపీసీ మహితపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి , ఎమ్మార్వై లు పద్మయ్య, దేవాదాసు , మున్సిపాల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు కౌన్సిలర్ తురగ శ్రీధర్, ఏఎంసి మాజీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, గోపి రాజారెడ్డి, తలారి రాజేశ్, డైరెక్టర్లు కొల్ల నారాయణ , కైరం రమణ, పాలడుగు నర్సింహారెడ్డి, పాక్స్ సీఈఓ. ఎ. రవికుమార్, సెంటర్ ఇంచార్జి లు తిరుపతి, మహేష్, శంకర్, రాజేష్, భూమేష్, ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు

# భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశం




**రాయికల్ పట్టణం,అక్టోబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం సోమవారం సంఘ అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు 2024%-%2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలను సభ్యులకు సమర్పించారు. సంఘం ద్వారా సుమారు 7 కోట్ల రూపాయల దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి, సంఘంలో డిపాజిట్లు పెడితే మరిన్ని సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య, డైరెక్టర్లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మీనారాయణ, కొసరి మహేష్, మాజీ ఉపసర్పంచ్ అన్నవేణి వేణు, కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్, సిబ్బంది రాజేష్, రంజిత్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రామజీపేటలో దోడిమేళ్ల మనోజ ఉరి వేసుకొని ఆత్మ హత్య



**రాయికల్ పట్టణ%శీ%,అక్టోబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి దొడిమెళ్ళ మనోజ 26 వయసు అనే యువతి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు పోలీసుల కథనము ప్రకారం వివరాల్లో కెళ్తే రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన దోడిమేళ్ళ మనోజ వయస్సు 26 సంవత్సరాలు యాదవ కులంకు చెందిన దోడి మేల్ల సుధాకర్ తో తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది ప్రస్తుతం ముగ్గురు పిల్లల సంతానం రాత్రి భర్త సుధాకర్ ఇంటికి వెళ్లి చూస్తే గడివేసుకొని ఉంది తలుపులను ఎంత కొట్టిన తియ్యకుంటే గ్రామస్తుల సాయంతో కలిసి తలుపులను పగుల కొట్టి తెరిచి చూడగా గదిలో సీలింగ్ ఫ్యాన్ ఉరి వేసుకొని కనిపించింది వెళ్లి చూడగా అప్పటికే చనిపోయింది చిన్నప్పటి నుండి గారాబంగా పెరిగి అది చిన్న పిల్లల మనసత్వమని చిన్న విషయానికి భర్త మందలించడని మనస్థాపన చెంది జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయింది అని మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు రాయికల్ ఎస్ఐ తెలిపారు

# పాత్రికేయుడిని సన్మానించిన బిజెపి మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి



**మల్లాపూర్ అక్టోబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల శాఖ అధ్వర్యంలో, రాష్ట్ర ఐపిఎస్ అధికారి రమేష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న అవార్డు గ్రహీత మోర సతీష్ ( జ్యోతి తెలంగాణ దినపత్రిక) మల్లాపూర్ మండల రిపోర్టర్ ని సన్మానించిన మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యాక్షురాలు ఎర్ర లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కరి రాజ్‌కుమార్, బూత్ అధ్యక్షులు మొరపు జలపతి, గడ్డం నర్సారెడ్డి, డబ్బా రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి అందజేత



**శ్రీ సత్యసాయి ధర్మవరం, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రజల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లెక్కచేయకుండా, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడమే తన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ మరోసారి చాటిచెప్పారు. ధర్మవరానికి చెందిన వైయస్సార్సీపీ పార్టీ కార్యకర్త చందమూరు నరేంద్ర రెడ్డి గారి భార్య చందమూరు హరిత ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కు దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు ఆ దరఖాస్తు పరిశీలించి రూ. 1.57 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేశారు. సోమవారం మంత్రి ఆదేశాల ప్రకారం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆ వైయస్సార్సీపి కార్యకర్త ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు జీవన పరిస్థితులు ఎవరి పార్టీని చూసి రావన్నారు. పార్టీలు ముఖ్యం కాదనీ మనిషి ఆరోగ్యం ముఖ్యమని మా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ చెబుతుంటారన్నారు. ఆయన దృష్టిలో పార్టీలు కాదు, మనిషే ప్రధానమైనవారని తెలియజేశారన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా సరే అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరికి సహాయం అందించడం వారిని ఆరోగ్యంగా నిలబెట్టడం ఆయన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి సమస్యను ముందుండి పరిష్కరించడమే మా ఎజెండా అని మంత్రి సత్య కుమార్ స్పష్టంగా చెప్పారని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాష్ట్ర స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సదుపాయాలు ఎవరి పార్టీ కార్యకర్తైనా సమానంగా అందించాలనే దృక్పథంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, శ్రీనివాసులు, కొంక నాగర్జున, పెద్దకోట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్లో ఆదివాసి కొమురం భీం వర్ధంతి వారోత్సవ ముగింపులో ఆదివాసీ తోటి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసెంగ వేణు

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన ఆదివాసి అమరవీరుల వర్ధంతి ముగింపు వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కురుసంగ వేణు ఆదివాసి తోటి జాతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్... నిజామాబాద్ జిల్లా మాకులూరు మండలము మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆదివాసి కొమరం భీమ్ వర్ధంతి వారోత్సవ ముగింపు సభ ఘనంగా ముగిసింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసెంగ వేణు మాట్లాడుతూ ఆదివాసి అమరవీరుల స్ఫూర్తిని గ్రహించి వారి ఆలోచనలు ఆశయాలు అమలుపరచిన రోజే వారికి నిజమైన ఘన నివాళి అని ఆదివాసి జాతి బిడ్డల జయంతిలో వర్ధంతిలు సమాజంలో జరపడం చేత ఆదిమతిగల ఉద్యమ స్ఫూర్తి ఉనికిని ఈ సమాజానికి చాటుతామని ఈ సందర్భంగా రాజకీయ



నాయకులకు ప్రజా సంఘాల నేతలకు పాత్రికేయ మిత్రులకు పాలకులకు అధికారులకు ఆ మహనీయుల వర్ధంతి జయంతుల సందర్భంగా తమ యొక్క వేదనలు వెల్లిబుచ్చవచ్చని అన్నారు అంతేకాకుండా ఆచార సంస్కృతులు అవలంబిస్తూ వేడుమ రాము స్ఫూర్తిని కూడా గ్రహించాలని కీర్తించాలని వారిని ఆదివాసి తోటి పివిటిజలకు రావలసిన నిధులు సాధించాలంటే సమైక్యంగా సమన్వయంతో సమాజంలో సంఘాలుగా ఎదిగిన రోజే సాధిస్తామని నిజాంబాద్ జిల్లా ఆదివాసి తోటి సమాజానికి పిలుపునిచ్చారుజిల్లాలో ఆదివాసి తోటి జాతి రాష్ట్రస్థాయి సదస్సును ఎస్టీ ఎస్సీ మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆదివాసీ ముద్దుబిడ్డ మంత్రి సీతక్క ఎంపీ ధర్మపురి అరవింద్ మరియు స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎమ్మెల్సీ కవితక్క జిల్లా కలెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఆదివాసి తోటి జాతి రాష్ట్రీయ సదస్సు నిజాంబాద్ లో నిర్వహించి ఆదివాసి జాతి సమస్యలను ప్రభుత్వపరంగా పరిష్కరించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అట్టి సభ నిర్వహించుటకు యావత్ సమాజం ముందుండి నడవాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో వీరితో పాటు కొడపల నారాయణ జిల్లా అధ్యక్షులు కూడినేత లక్ష్మణ్ శ్రీనివాస్ మిశ్రం భోజన్న ఆత్రం సునీత కడప లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ కొత్తపేట నైట్ హాల్ట్ బస్సు కొరకై ఆర్టీసీ ఉన్నత అధికారులపై ఆగ్రహం

**-త్వరలో రాయికల్ హైదరాబాద్ కు సూపర్ ఎక్స్ప్రెస్-జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి**








**రాయికల్ పట్టణం,అక్టోబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణము ఇస్తున్నామని ఆర్టీసీ అధికారులు మాత్రం ప్రయాణికులతో సహకరించడం లేదని ప్రజా ప్రతినిధులను లెక్కచేయడం లేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అగ్రహము వ్యక్తం చేశారు
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో జగిత్యాల్ రాయికల్ కొత్తపేట బస్సు కొరకై కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడుతూ జగిత్యాల ఆర్ టి సి డిఎం కరీంనగర్ ఆర్ఎంలతో టెలిఫోన్లో మాట్లాడుతూ రాయికల్ మీదుగా కొత్తపేటకు బస్సును పునరుద్ధరించండి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆర్టీసీ అధికారులతో మాకు రాత్రి బస్సు లేక ఎనిమిది దాటితే రాయికల్ వచ్చే బస్సు లేదని మరి ఏమి చేయడమని అధికారులపై జీవన్ రెడ్డి ఆగ్రహము వ్యక్తం చేశారు మీరు ఏమైనా చెప్పండి మాకు రాయికల్ కు బస్సు కావాలి అంతేకానీ కారణాలు చెబుతూ ప్రజలలో మమ్ములను ఇబ్బందిపాలు చేస్తున్నారని మీరు ప్రజాసేవకుల లేక ప్రజలకు ద్రోహుల ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని ఆర్టీసీ అధికారులపై ఆగ్రహ%శీ%వ్యక్తం చేశారు అది ప్రైవేటు బస్సు గాని ప్రభుత్వ బస్ గాని మాకు కావాలి గతంలో నడిచిన బస్సు మీరు బంద్ చేసి ఇప్పుడు ప్రైవేట్ ఆపరేటర్లకు రూటు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడతారా ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు బస్సు నడపనట్లు అయితే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన ఆవేశంగా అన్నారు మేము ప్రజాలా విషయంలో మేము ప్రజా ప్రతినిధులము అధికారులకు ప్రజలకు వారతిగా ఉండే మేము మమ్ములను ప్రజలతో అభాష్పాలు చేస్తుంద్రు అని హెచ్చరించారు మీకు రాత్రి నడిచే బస్ కొరకు అనుమతి ఎక్కడినుండి తీసుకరావాలి మాకు చెప్పండి మేము అక్కడికి పోయి అడుగుతాం ప్రజలతో తిట్లు తినిపిస్తున్నారు
మమ్ములను ఎందుకండీ మహిళలకు ఉచిత ప్రయాణమిస్తున్న మేము ప్రజలుచే మీ అధికారుల వలన కాంగ్రెస్ పార్టీ అభాసుపాలయితుంది ఈ విషయంలో అధికార్లాపై చర్య కొరకై 'పై' అధికారులకు రిపోర్ట్ చేస్తామని తప్పనిసరిగా మాకు రాయికల్ బస్సు కొత్తపేట వరకు కావాలని టెలిఫోన్లో ఆవేశా%శీ%గా అన్నారు రాయికల్ మండల కార్యకర్తలను మీకు కొత్తపేట్ నైట్ హాల్ట్ బస్సు కావాలి వారములోపల బస్సు వస్తది కచ్చితంగా అనగా ఓ కార్యకర్త ""రాయికల్ ముచ్చట్లు"" వాట్ షాప్ గ్రూప్ లో నాయకులు చెప్పుతరు కాని అది అమలు కావని ట్రోల్ చెయ్యడము బాధగా వుంది అని కార్యకర్తలు అనగా అవునయ్య కొత్త పెట్ నైట్ హాల్ట్ బస్సు ను పునారిద్దరించింది ఎవారు నేను ""కుక్కలు""మొరుగుతాయి వాటిని పట్టించుకోద్దు రాయికల్ మండలము లింక్ రోడ్లు చేసింది మనము మొన్న వర్షకాలము రోడ్లు తెగిపోతే తాత్కాలిక మరమ్మత్తుల కొరకు రోడ్డు బాగు చేయించాలని అలాంటి ఎన్నో పనులు నా ముందుకు తీసుకొస్తే నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను ఎవరో ట్రోల్ చేస్తున్నారని మీరు బాధపడవద్దని కార్యకర్తలకు హితవు పలికారు ప్రజలు కానీ కార్యకర్తలు కానీ ఎపని నాదృష్టికి తీసుకువచ్చిన ప్రతి పనిని చేయ్యడానికి సిద్ధంగా ఉన్నానని ఎవరో ఏమో అన్నారని మనం పని చేసేవాళ్ళము ""జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అనేపదమే రావాలి""
కానీ నా రాజకీయ జీవితంలో ఇలా ఎప్పుడు కాలేదని నేను ఇప్పటికి మంత్రినే అనే విదంగా వున్నాను అలాగే హైదరాబాద్ బస్ కొరకు కూడా ప్రయత్నిస్తానని టైముల వివరాలు మీరే తెలుపాలని బస్సు ప్రారంభిస్తే బందు అయ్యేవిధంగా చూడొద్దని హైదరాబాదు నుండి తిరుగు ప్రయాణం ఎప్పుడు కావాలో అది కూడా మీరే టైమును ఫిక్స్ చేయండి అని తప్పనిసరిగా ప్రయాణికులను అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు రాయికల్ ఆ%శీ%గడి బజార్లో బస్ షెల్టర్ కొరకై ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్నానని ఏవిధంగా అయితే బాగుంటుందని రాయికల్ పట్టణ నాయకులు నిర్ణయించాలని ఆయన అన్నారు ఇక రాయికల్ పట్టణంలో కుక్కల బేడుదా ఉందని కుక్కలు కరుస్తున్నాయని వీటి గురించి ఎలా అని ఒక కార్యకర్త అడుగగా వాటిని నిర్మూలించడానికి కేవలం మున్సిపాలిటీ అధికారులు బాధ్యులు వారితో ఈ విషయమే నేను చర్చిస్తానని గతంలో గ్రామపంచాయతీలు ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి కమిటీ ఉంటుండే ఆ కమిటీ ద్వారా కుక్కలను పట్టేవాళ్ళను తెప్పించి వాళ్లతోటి పట్టించే రోజులు ఉండే ఇప్పుడు కూడా అలా చేస్తే బాగుండును పట్టణంలో ఒక పట్టణాభివృద్ధి కమిటీ అనేది ఉంటే దాని ద్వారా కుక్కలు పట్టించవచ్చు ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోదు కుక్కలను కోతులను చంపవద్దని వీటిపై కోర్టులో చట్టాలు ఉన్నాయని ఈ గ్రామీణ ప్రాంతాల్లో కుక్కలు పట్టడానికి గ్రామాభివృద్ధి కమిటీ డబ్బులు దారనే కుక్కలు కోతులు పట్టియ్యావచ్చని ఆ పరంగా గ్రామాలు పట్టణాలలో చేసుకోవచ్చని లేక పసు సంవర్ధకశాఖ ద్వారా కుక్కలు కోతులకు పిల్లలు కాకుండా ఆపరేషన్లు చేయవచ్చని అయన తెలిపారు 15 సంవత్సరాలు మూలాన పడ్డ ఫిల్టర్ బెడ్ కు మూడు కోట్ల 98 లక్షలు ఇచ్చి దాన్ని బాగు చేయిస్తున్నామని దాని ద్వారా రాయికల్ రామాజీపేట ఇటిక్యాలు చేర్ల కొండాపూర్కు నీళు అందించవచ్చు అని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజరెడ్డి,మండల్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ ,కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,రాకేష్ నాయక్,మున్నా జగిత్యాలయూత్ జనరల్ సెక్రటరీ షాకిర్, రాజరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ కుమార్, ఏలేటి రాజేందర్ రెడ్డి,మండ రమేష్,తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కు ఫైర్ స్టేషన్ ఏర్పాటు కు రాయికల్ మండల ప్రజలు వినతి

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 27,( రిపబ్లిక్ న్యూస్)**
90 గ్రామాలకు కూడలి అయిన రాయికల్ పట్టణములో ఫైర్ స్టేషన్ లేక మండలంలో అగ్నికి ఆహుతి అవుతున్న ఇండ్లు కొట్టాలు గుడిసెలు కాలి బూడిద అయిన తర్వాత జగిత్యాల నుండి ఫైర్ ఇంజన్ వస్తుంది జగిత్యాల జిల్లా రాయికల్ ఫైర్ స్టేషన్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు రైతులు గిరిజనులు వ్యవసాయం చేసుకున్న కార్మికులు గడ్డి తీసుకొని వానకాలం సరిపోకుండా కొట్టాలలో పెడితే కొట్టాలలో ఏదో చిన్న పొరపాటుకు అగ్నికి ఆహుతి అయి పశువులకు తినడానికిగడ్డి లేక కొట్టాలు కాలిపోయి పశువులు మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి పల్లెటూర్లలో ఎన్నో గుడిసెలు ఇండ్లు కాలిపోవడం జరుగుతుంది నాయకులు వస్తున్నారు పోతున్నారు వాగ్దానాలు చేస్తున్నారు నేను సీఎంకులేటర్ పెట్టినాను అనడం ప్రజల ముందర నాయకులు అభాష్పాలవుతున్నారు. ""నాయకులు వాగ్దానం చేయడం ఒక ఎత్తు అది రాకపోవడం మరో ఎత్తు ""అవుతుంది గతంలో ఫైర్ స్టేషన్ మంజూరి చేసి



వాహనం కూడా ఏర్పాటు చేశారు కానీ మధ్యలో అట్టి వాహనా న్ని జగిత్యాల పంపి%శీ%చారు తరలించారు అప్పటినుండి ఇప్పటివరకు ఫైర్ స్టేషన్ ఏర్పాటు కాకపోవడం విచిత్రంగా ఉంది రాయికల్ పోలీస్ స్టేషన్ విద్యుత్ సబ్స్టేషన్ ముందట ఫైర్ స్టేషన్కు ఒక షెడ్ నిర్మించారు కానీ అట్టి షెడ్లో అంటే ప్రాణం పోయినా తీసుకెళ్లడానికి ఒక వైకుంఠ రథాన్ని మాత్రం ఏర్పాటు చేశారు మునిసిపల్ వాళు ్ళ నాయకుల్లారా వాగ్దానాలు ముందుండి నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇద్దరు వాగ్దానం చేయడమే తప్ప అట్టి ఫైర్ ఇంజన్ ఇంతవరకు రాలేదు గతంలో ఉన్న నాయకులు రాయికల్ మండలాన్ని శాసించిన వేముల పెరుమాండ్లు సురకంటి నారాయణ మొరా ఆంజనేయులు ఎద్దండి భూమిరెడ్డి బొమ్మకంటి కిషన్ మచ్చ నారాయణ గన్నవరం ప్రభాకర్ ఒక కమిటీ ఏర్పాటు చేసి అందరూ పట్టణానికి అవసరం ఉన్నాయి మాజీ ఎమ్మెల్యే రత్నాకర్ రావు ఎన్నో పనులు చేసుకున్నారు రాయికల్ పట్టణాన్ని ముందుకు తీసుకెళ్లారు అటువంటి నాయకులు కావాలి కానీ ఇప్పుడున్నా నాయకులు అభివృద్ధిని కుంటూ పరుస్తున్నా రు ఏదేమైనా రాయికల్ కు ఫైర్ స్టేషన్ అవసరం తప్పనిసరిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## మోంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - సిపిఐ నేత దోనేపూడి శంకర్




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** ప్రళయ భీకరంగాదూసుకొస్తున్న మోంథా తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్ల ను అప్రమత్తం చేయడం, ముందస్తు సహాయక చర్యలను చేపట్టడం హర్షణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు ప్రజలు తమ వంతు బాధ్యతగా తుఫాను తీవ్రత పట్ల అత్యంత జాగ్రత్తతో వ్యవహరించి, ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోనేపూడి శంకర్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తూ, తక్షణమే కదిలి పలు జిల్లాల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా మరియు విజయవాడ పరిసర ప్రాంతాల్లో రైతాంగం, పట్టణ ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రజల భద్రతకే ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న చర్యల కు తోడ్పడాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతోముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేకాటరాయులపై కేసు నమోదు



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 27 రిపబ్లిక్ న్యూస్**
పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని గూబలవారి పల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ వెనకాల పేకాట ఆడుతున్నట్టు సమాచారం వచ్చింది. వెంటనే పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి, సిబ్బందితో తరలి వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5,050 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 27 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక బస్టాండ్ లో ఓ మహిళ మరణించడంతో పంచాయతీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు లక్ష్మీదేవి 55 అనే మహిళ గత ఐదు సంవత్సరాలుగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యం పాలు కావడంతో స్థానిక ఆర్టిసి బస్టాండ్ లో తలదాచుకుంటూ ఉండేది ఈ క్రమంలో సోమవారం ఉదయం బస్టాండ్ లోనే మృతి చెందింది. గుర్తించిన చుట్టుపక్కల వారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ వీఆర్వో విఆర్ఓ విజయ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## రిటైర్డ్ విఆర్ఓ బట్రెడ్డి కృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు





**చౌడేపల్లి ప్రతినిధి అక్టోబరు 27 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని దుర్గసముద్రం గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో బట్రెడ్డి కృష్ణారెడ్డి మరణించాడు. ఆయనకు వైఎస్ఆర్సిపి నాయకులు నూతనకాల్వ శ్రీనాథ్ రెడ్డి నివాళులర్పించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి వీర విధేయుడుగా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అభిమానీగా పార్టీకి ఎన్నో సేవలు అందించాడని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నాగభూషణంరెడ్డి, మాజీ జెడ్పిటిసి రుక్మిణమ్మ , ఉపాధ్యక్షులు రమణ, చెంగారెడ్డి, షంషీర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహా వైభవంగా జల హారతి
### - గంగాదేవికి విశేష పూజలు- వీక్షించిన వేలాది మంది భక్తులు





**మహానంది, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది క్షేత్రంలో కార్తీక మాసం, తొలి సోమవారం పురస్కరించుకొని కోనేరు వద్ద రాత్రి జలహారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు చెండూరి రవిశంకర అవధాని, పండితులు, అర్చకులు ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజలు చేసి ఫల, తాంబూలాలు సమర్పించారు. పండితులు, అర్చకులు దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇచ్చారు. గంగాదేవికి సౌభాగ్య ద్రవ్యాలను సమర్పించి పూజలను వైభవంగా జరిపారు. ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద నిర్వహించిన జల హారతి పూజ కార్యక్రమాలను మహానంది ఆలయానికి వచ్చిన భక్తులు కనులారా తిలకించి ఆనందించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ఎంపికలు



**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడు ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు బాలురకు నిర్వహించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్ పోటీలను నిర్వహించారు. అనంతపురం రూరల్ పరిధిలోని అన్ని పాఠశాలల నుండి బాలుర విభాగంలో దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయి. అందులో భాగంగా కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా, చెస్ క్రీడలలో పోటీలు నిర్వహించారు. అనంతరం కబడ్డీ అండర్ 14 విభాగంలో చియ్యేడు ఉన్నత పాఠశాల విజయం సాధించి విన్నర్స్ గా నిలిచింది. అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విన్నెర్స్ గా నిలిచి, విజయం సాధించింది. వాలీబాల్ అండర్ 14 విభాగంలో ఏజీఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విన్నర్స్ గా నిలవడం జరిగింది. నేడు బాలికల విభాగంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్, అనంతపురం రూరల్ మండల కోఆర్డినేటర్ పిడి వేణుగోపాల్ తెలియజేశారు. చియ్యేడు ఉన్నత పాఠశాల నుండి కబడ్డీకి టి ముఖేష్ కుమార్, వై.హర్షవర్ధన్, ఎం. లక్ష్మీ తరుణ్ అలియాజ్ నిశాంత్, కబడ్డీ 17 విభాగంలో వంశి, చక్రధర్ లు డివిజనల్ స్థాయికి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చియ్యేడు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. సర్పంచ్ గంగాధర్ రెడ్డి గ్రౌండ్ చదును చేయడంలో తన వంతు సహాయం చేశాడని పిడి వేణుగోపాల్ తెలియజేశారు.

## అనంతపురం పేరు జాతీయ స్థాయిలో వినిపించాలి
### తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
### బెంగళూరులో జరిగే పోటీల్లో రాణించాలన్న ఎమ్మెల్యే



**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం పేరు జాతీయ స్థాయిలో వినిపించాలని తైక్వాండో విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 42వ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో అనంతపురం వాసులు గెలుపొందారు. విజయనగరం జిల్లాలో జరిగిన పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలవగా.. వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం పేరు వినిపించేలా చేశారన్నారు. ఇప్పుడు బెంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని.. తల్లిందండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## తాగునీటి సమస్య తీర్చే బాధ్యత మాది
### ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి -రూ. 77లక్షలతో రోడ్లు, మోటార్ పంప్స్ ప్రారంభం
### పాల్గొన్న ఎంపీ అంబికా, కమిషనర్ బాలాస్వామి -రూ. 30 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్న ఎమ్మెల్యే





**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీర్చే బాధ్యత మాది అని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన 77 లక్షలతో సీసీ రోడ్లు, మోటార్ పంపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామితో పాటు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుడ్డప్ప నగర్, శ్రీనగర్ కాలనీల్లో ఉన్న వాటర్ ట్యాంకుల వద్ద స్టార్ డెల్టా స్టార్టర్ బాక్స్, 20హె.పి. బూస్టర్ మోనోబ్లాక్ మోటార్ పంపులను ఏర్పాటు చేశారు. అత్యాధునిక మోటార్లను కేవలం రూ. 5 లక్షలతో ఏర్పాటు చేశారు. ఆజాద్ నగర్, ఒకటవ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు స్కూల్ వద్ద నూతన సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. మొత్తం వీటి విలువ రూ. 77 లక్షల వరకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రూ. 30 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైన్లు కూడా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో కొన్ని కాలనీల్లో రోజు మార్చి రోజు నీరు వస్తుండేదన్నారు. ఇప్పుడు అత్యాధునిక మోటార్లు ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు అందించే విధంగా చూస్తున్నామన్నారు. దీనివల్ల చాలా కాలనీలకు ప్రతిరోజు నీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వీలైనంత తక్కువ మొత్తానికి ఎక్కువ పనులు జరిగేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలకు సరైన సదుపాయం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దీనిపై స్పందించి అందుకు సంబంధించిన కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి "అనంత" సంతాపం



**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దేశాయి రెడ్డప్ప రెడ్డి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం పరాకువాండ్లపల్లెలో సోమవారం రెడ్డప్ప రెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి పరాకువాండ్లపల్లెకు చేరుకుని దేశాయి రెడ్డప్ప రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అనంతతో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తార్ చాంద్ బాషా, కదిరి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న దేశాయి రెడ్డప్ప రెడ్డి జెడ్పీ చైర్మన్‌గాను, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానూ విశేష సేవలు అందించారని అనంత వెంకట రామిరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధితో పాటు వెనుకబడిన కదిరి ప్రాంతంపై చెరగని ముద్రవేసుకున్నారని తెలిపారు. రైతాంగం సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారని అన్నారు. నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, తమ కుటుంబానికి ఆత్మీయులని పేర్కొన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు దేశాయి రెడ్డప్ప రెడ్డి మార్గదర్శకులుగా నిలిచారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని పేర్కొన్నారు.

## వీఎస్ఎస్ అధ్యక్షుడుగా తిరుపతయ్య



**మహానంది, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహానంది వన సంరక్షణ సమితి కార్య నిర్వాహక వర్గ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శిరీష, పంచాయతీ కార్యదర్శి, అటవీశాఖ అధికారుల సమక్షంలో మహానంది వీఎస్ఎస్ అధ్యక్షుడిగా చలం చలం తిరుపతయ్య, ఉపాధ్యక్షురాలుగా పాములేటమ్మతో పాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ హైమావతి, అటవీ శాఖ సిబ్బంది నాగేంద్ర, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతకు చేరుకున్న శాసన సభ కమిటీ బృందం



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం కొరకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ కమిటీ బృందం సోమవారం రాత్రి అనంతపురం ప్రధాన కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సదరు బృందానికి ఇంచార్జ్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ఏ ఎస్ డబ్ల్యూలు రాము నాయక్ రామ్మోహన్ శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తదితరులు మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ లో కమిటీ బృందం బస చేసింది.
శాసన కమిటీ అధ్యక్షులు కుమారరాజావర్మ,శాసనసభ్యులు ఎంఎస్ రాజు, కొలిక పూడి శ్రీనివాసరావు, తాటిపర్తి చంద్రశేఖర్, రోషన్ కుమార్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ జిల్లా పర్యటలో భాగంగా విచ్చేశారు. నేడు ఉదయం 9.30 నుండి 11 గంటలకు అనంతపురం నగరంలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలు, షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు కమిటీ బృందం స్వీకరిస్తుంది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్ లో అధికారులతో సమావేశం నిర్వహించి సంక్షేమ ,అభివృద్ధి పథకాల అమలు పెండింగ్ ఉన్న అట్రాసిటీ కేసులు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ల పనితీరు ప్రభుత్వ సేవలలో భాగంగా రిజర్వేషన్ల అమలు, షెడ్యూల్డ్ కులాల సంబంధించిన ఇతర అంశాలను కమిటీ బృందం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు
### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం -ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు




**శ్రీ సత్యసాయి క్రైమ్, అక్టోబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'ఓపెన్ హౌస్' ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు వలి, మహేష్, రవికుమార్ లు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు మాట్లాడుతూ... పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే , దుస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం పరికరాలు,తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో ప్రజల యొక్క శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓపెన్ హౌస్ లో ప్రదర్శించినబాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, తదితర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్ , స్టోన్ గార్డ్ హెల్మెట్ ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ ( డి ఎస్ ఎం డి ), టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

**ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ విన్యాసాలు**
ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా డాగ్ స్క్వాడ్ ప్రదర్శించిన దృశ్యాలు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. హత్యలు, ఆత్మహత్యలు వంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితుల ఆనవాళ్లను ఏ విధంగా పసిగడతాయో వంటి దృశ్యాలను వాటి శిక్షకులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.
ముఖ్యంగా తారా,డైన డాగ్స్ ఐరన్ రింగులో జంపింగ్ చేస్తూ వెళ్లిన దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి, శ్రీనివాసులు, ఆర్ ఐ లు వలి మహేష్ రవికుమార్, ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.